# పతాకం న్యూస్

APTEL/25/A2082

PATHAKAM NEWS TELEGU DAILY | తెలుగు దినపత్రిక

సంపుటి : 01 | సంచిక : 58 | విశాఖపట్నం | 28-11-2025 శుక్రవారం | చీఫ్ ఎడిటర్ : ఎస్.ఎస్. రాజు | పేజీలు: 8 | వెల: రూ.5/-

Volume : 01 | Issue : 58 | VISAKHAPATNAM | 28-11-2025 FRIDAY | CHIEF EDITOR: S.S. RAJU | Pages:8 | Rate: Rs.5/-



రిపోర్టర్లు కావలెను

పతాకం న్యూస్

తెలుగు దిన పత్రికలో పనిచేయుటకు శ్రీకాకుళం, పాడేరు, గోదావరి జిల్లాలు తో పాటు ఆంధ్రప్రదేశ్‌లో గల రాయలసీమ, జిల్లాలో జిల్లా రిపోర్టర్స్ కావలెను.

అనుభవం ఉన్న వారికి మొదట ప్రాధాన్యత ఇవ్వబడును.

ప్రతి వార్త ఉన్నది ఉన్నట్టుగా రాసి చూపిద్దాం రండి...

ఆఫీస్ ఇంఛార్జ్ : ఎల్.కృష్ణ రావు

సంప్రదించవలసిన మా ఫోన్ నంబరు

9516171797, 9849349934


## మంగళగిరిలో గ్రంథాలయ భవనాన్ని
# ప్రారంభించిన లోకేశ్



**అమరావతి, పతాకం న్యూస్:** మంగళగిరి మండలం ఆత్మకూరులో స్వర్గీయ మాజీ ముఖ్యమంత్రి ఎన్టీఆర్, మాజీవైద్య ఆరోగ్యశాఖ మంత్రి స్వర్గీయ డాక్టర్ ఎంఎస్ఎస్ కోటేశ్వరరావు విగ్రహాలను మంత్రి నారా లోకేశ్ ఆవిష్కరించారు. అనంతరం రూ. 1.72 కోట్లతో ఆధునీకరించిన శాఖా గ్రంథాలయ భవనాన్ని కూడా మంత్రి ప్రారంభించారు. అనంతరం గ్రంథాలయావరణలో మొక్కలు నాటారు. అంతర్జాతీయ ఫుట్‌బాల్ దిగ్గజం, యూనిసెఫ్ గుడ్‌విల్ అంబాసిడర్ డేవిడ్ బెక్‌హామ్ ఆంధ్రప్రదేశ్‌లో పర్యటించారు. విశాఖపట్నం సమీపంలోని కొత్తవలసలో ఉన్న ప్రభుత్వ రెసిడెన్షియల్ పాఠశాలను ఆయన సందర్శించి, అక్కడి విద్యార్థులతో సరదాగా గడిపారు. ఈ విషయాన్ని రాష్ట్ర మంత్రి నారా లోకేశ్ వెల్లడిస్తూ, బెక్‌హామ్‌కు ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు.

ఏపీలోని కొత్తవలస పాఠశాలకు ఎవరొచ్చారో చెప్పగలరా...? అంటూ లోకేశ్ ఓ ట్వీట్ చేశారు. అనంతరం మరో ట్వీట్ లో డేవిడ్ బెక్ హామ్ వచ్చాడని వెల్లడిస్తూ, ఓ వీడియోను కూడా పంచుకున్నారు. పాఠశాల పర్య టనలో భాగంగా బెక్‌హామ్ విద్యార్థులతో ఎంతో ఆప్యాయంగా ముచ్చటించాడు. తరగతి గదుల్లో వారితో మాట్లాడటమే కాకుండా, ప్లే గ్రౌండ్ లోకి వెళ్లి వారితో కలిసిపో యాడు. విద్యార్థులను ప్రోత్సహిస్తూ వారితో ఆడిపాడాడు. బెక్‌హామ్ ఉత్సాహం, చురుకైన ప్రవర్తన విద్యార్థుల్లో కొత్త స్ఫూర్తిని నింపాయని లోకేశ్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా, విద్యార్థులకు బెక్‌హామ్ సరదాగా ఫుట్‌బాల్ మెళకువలు నేర్పించాడు. "బెండ్ ఇట్ లైక్ బెక్‌హామ్" షాట్‌ను ఎలా ఆడాలో చేసి చూపించడంతో విద్యార్థులు ఆనందంతో కేరింతలు కొట్టారు. పిల్లల కలలు, విద్య పట్ల బెక్‌హామ్ చూపిస్తున్న నిబద్ధత ప్రశంసనీయమని లోకేశ్ అన్నారు. ఈ పర్యటన విద్యార్థులకు జీవితకాలం గుర్తుండిపోయే మధురానుభూతిని ఇచ్చిందని లోకేశ్ అభిప్రాయపడ్డారు.

## అమరావతిలో వేంకటేశ్వరస్వామి ఆలయ విస్తరణకు
# చంద్రబాబు భూమి పూజ





**అమరావతి, పతాకం న్యూస్:** కలియుగ దైవం వేంకటేశ్వర స్వామికి అపవిత్రత కలిగించే పని తాను చేయను, ఎవరినీ చేయనివ్వనని ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టం చేశారు. దేవతల రాజధాని ఎలా ఉంటుందో అదే నమూనాతో ఏపీ రాజధాని అమరావతి ఉంటుందని సీఎం చంద్రబాబు అన్నారు. రాజధాని కోసం రైతులు 33వేల ఎకరాలు స్వచ్ఛందంగా ఇచ్చారని, పవిత్ర కార్యక్రమానికి రైతులు సహకరించారని అభినందించారు. అమరావతిలోని వెంకటపాలెంలో వేంకటేశ్వరస్వామి ఆలయ విస్తరణకు సీఎం చంద్రబాబు భూమిపూజ చేశారు. రూ.260 కోట్లతో రెండు దశల్లో పనులు చేపట్టనున్నారు. ఆలయ ప్రాకారం, మహారాజగోపురం, ఆంజనేయస్వామి ఆలయాలు నిర్మించనున్నారు. మాడవీధులు, అన్నదాన కాంప్లెక్స్ నిర్మాణాలకు సీఎం శంకుస్థాపన చేశారు.

మొదటి దశలో రూ.140 కోట్లతో అభివృద్ధి పనులు చేపట్టనున్నారు. ఇందులో రూ.92 కోట్లతో ఆలయం చుట్టూ ప్రాకారాన్ని నిర్మిస్తారు. రూ.48 కోట్లతో ఏడంతస్తుల మహా రాజగోపురం, ఆర్జిత సేవా మండపం, వాహన మండపం, రథ మండపం, పంచముఖ ఆంజనేయస్వామి విగ్రహం, పుష్కరిణి, కట్ స్టోన్ ఫ్లోరింగ్ నిర్మిస్తారు. రెండో దశలో శ్రీవారి ఆలయ మాడ వీధులు, అప్రోచ్‌రోడ్డు, అన్నదానం కాంప్లెక్స్, యాత్రికులకు విశ్రాంతి భవనం, అర్చకులు, సిబ్బంది క్వార్టర్స్, రెస్ట్ హౌస్, పరిపాలన భవనం, ధ్యాన మందిరం, వాహనాల పార్కింగ్ వంటి పనుల్ని చేపడతారు. వీటికి రూ.120 కోట్ల వ్యయం కానున్నట్లు సంబంధిత అధికారులు తెలిపారు. 2014-19 మధ్య టీడీపీ ప్రభుత్వం శ్రీవారి ఆలయాన్ని రూ.185 కోట్లతో అభివృద్ధి చేసేందుకు ప్రణాళిక సిద్ధం చేయగా 2019లో అధికారంలోకి వచ్చిన వైఎస్సార్సీపీ దానిని రూ.36 కోట్లకు కుదించిందని ముఖ్యమంత్రి గుర్తు చేశారు. తాజాగా అధికారంలోకి వచ్చిన కూటమి ఆలయాన్ని 2014-19 నాటి ప్రణాళికను మించి సకల హంగులతో అభివృద్ధి చేసేందుకు అడుగు ముందుకేసిందని తెలిపారు. 'వేంకటేశ్వరస్వామి సంకల్పంతోనే రైతులు రాజధాని నిర్మాణానికి భూములిచ్చారు. భూ త్యాగాలు చేసిన రైతులకు గత 5ఏళ్లలో పాలకులు ఎంత నరకం చూపించారో ప్రత్యక్షంగా చూశాను. కలియుగ దైవాన్నే నమ్ముకున్న రైతులకు దేవుడు అన్యాయం జరగకుండా చూశాడు. తప్పు చేసిన వారిని ఈ జన్మలోనే వెంకటేశ్వర స్వామి శిక్షిస్తాడు. ఎన్నో అనుభవాలు చూశాను. తిరుమలలో ఎన్టీఆర్ అన్నదానం ప్రారంభిస్తే నేను ప్రాణదానం చేపట్టా. ఆరోగ్యం, సంపద, ఆనందం ప్రతీ ఒక్కరికీ ఇవ్వాలని వేంకటేశ్వరస్వామిని వేడుకున్నాను. రాష్ట్రంలో దేవాలయాల నిర్మాణానికి భక్తులు ముందుకు రావాలని ముఖ్యమంత్రి చంద్రబాబు తెలిపారు. రాజధానిలో శ్రీవారి ఆలయాన్ని అద్భుతంగా నిర్మించాలని ఏడేళ్ల ముందు అప్పటి టీడీపీ సర్కార్ నిర్ణయం తీసుకుంది. వెంకటపాలెం వద్ద ప్రధాన అనుసంధాన రహదారికి, కృష్ణా కరకట్టకు మధ్యలో 25 ఎకరాలను కేటాయించింది. రూ.150 కోట్ల అంచనా వ్యయంతో తిరుమలను తలపించేలా శ్రీవారి ఆలయం నిర్మించాలన్నది ఆలోచన. ఈ ప్రతిపాదనకు టీటీడీ ధర్మకర్తల మండలి 2018లో ఆమోదం తెలిపింది.

# కొత్తగా ఆరు విమానాశ్రయాలు : జనార్ధన్ రెడ్డి



**నంద్యాల పతాకం న్యూస్:** భోగాపురం ఎయిర్‌పోర్టు గడువు కంటే ముందే పూర్తి చేయబోతున్నామని ఆంధ్రప్రదేశ్‌లో కొత్తగా 6 విమానాశ్రయాల నిర్మాణానికి చర్యలు తీసుకుంటామని ఏపీ రోడ్లు భవనాల శాఖ మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి తెలిపారు. మరోవైపు ఆంధ్రప్రదేశ్‌లో రహదారుల పరిస్థితి దారుణంగా మారడానికి గత ప్రభుత్వ నిర్లక్ష్యమే కారణమని బీసీ జనార్ధన్ రెడ్డి విమర్శించారు. గత ప్రభుత్వ నిర్లక్ష్యం వల్ల రోడ్ల మరమ్మతులకు ప్రస్తుత ప్రభుత్వంపై అదనంగా రూ.20,000 కోట్ల భారం పడింది. మొత్తం 15,000 కిలో మీటర్ల మేర రహదారులు పూర్తిగా పనికిరానంతగా దెబ్బతిన్నాయి. మొత్తం 30,000 కిలో మీటర్ల రోడ్లు సరైన సంరక్షణ లేక పాడైపోయాయి. అయితే, దెబ్బతిన్న రహదారుల మరమ్మతులకు ఇప్పటివరకు రూ.3,000 కోట్ల నిధులు వెచ్చించినట్టు ఆయన పేర్కొన్నారు. 22,000 కిలో మీటర్ల గుంతల రోడ్లను రూ.1,061 కోట్ల వ్యయంతో పునరుద్ధరించారు. పీపీపీ మోడల్‌లో 175 రహదారులను 5,130 కిలో మీటర్ల పొడవు వరకు అభివృద్ధి చేయడానికి ప్రణాళికలు సిద్ధం చేసినట్టు పేర్కొన్నారు. జగన్ పాలనలో ఆగిపోయిన పలు ప్రాజెక్టులను తిరిగి పునరుద్ధరిస్తున్నట్లు బీసీ జనార్ధన్ రెడ్డి తెలిపారు.

అనంతపురం ఎక్స్‌ప్రెస్‌వే, అమరావతి రింగ్ రోడ్, ఇతర ప్రాధాన్యత ప్రాజెక్టులు ఉన్నాయన్నారు. ఇక, మొంథా తుఫాన్ ప్రభావంతో 4,794 కిలో మీటర్ల మేర రహదారులు దెబ్బతిన్నాయి. రూ.2,774 కోట్ల నష్టం సంభవించింది. రహదారుల నిర్మాణ నాణ్యత కోసం డ్యానిష్ ఫైబర్ టెక్నాలజీ వంటి ఆధునిక సాంకేతికతను ఉపయోగిస్తున్నట్లు మంత్రి తెలిపారు. రూ.15,000 కోట్ల వ్యయంతో మూలపేట, రామాయపట్నం, మచిలీపట్నం పోర్టుల నిర్మాణం జరుగుతోంది. వీటిని వచ్చే ఏడాదికి పూర్తిచేస్తాం. భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయం గడువు ముందుగానే పూర్తి చేస్తామని.. రాష్ట్రంలో కొత్తగా 6 విమానాశ్రయాల నిర్మాణానికి ప్రభుత్వం చర్యలు ప్రారంభించిందని, రాష్ట్ర మౌలిక వసతుల అభివృద్ధిలో ఇది భారీ మలుపు అని బీసీ జనార్ధన్ రెడ్డి అన్నారు.



## ఏసీబీకి వలలో చిక్కిన అవినీతి అధికారి

లంచం తీసుకుంటూ దొరికిపోయిన మారేడుపూడి వీఆర్ఓ సూర్యనారాయణ

3లో



దేశవ్యాప్తంగా 2 కోట్లకు పైగా

## ఆధార్ కార్డుల రద్దు

2లో

# టీటీడీపై సీఎం చంద్రబాబు సమీక్ష

**అమరావతి, పతాకం న్యూస్:** ప్రపంచం నలుచెరగులా తిరుమల శ్రీవారి ఆధ్యాత్మిక వైభవాన్ని చాటేలా కార్యక్రమాలు చేపట్టాలని, తిరుమల తిరుపతి దేవస్థానం (టీటీడీ) ఆధ్యాత్మికత, అన్నదానం, విద్య, వైద్యానికి చిరునామాగా నిలవాలని ముఖ్యమంత్రి చంద్రబాబు ఆకాంక్షించారు. గురువారం సచివాలయంలో దేవాదాయశాఖ, టీటీడీపై ఆయన ఉన్నతస్థాయి సమీక్ష నిర్వహించారు. తిరుమల ఆలయంలో పాటిస్తున్న అత్యుత్తమ విధానాలను రాష్ట్రంలోని అన్ని ప్రధాన దేవాలయాల్లోనూ అమలు చేసేందుకు చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. ప్రసాదాల తయారీ, క్యూలైన్ల నిర్వహణ వంటి అంశాల్లో తిరుమల ప్రమాణాలను అనుసరించాలని సూచించారు. ప్రసాదాల తయారీకి సేంద్రియ ఉత్పత్తులను మాత్రమే వినియోగించాలని, భక్తుల నిర్వహణలో ఆధునిక సాంకేతికతను వాడుకోవాలని ఆదేశించారు. భక్తులకు సౌకర్యవంతమైన దర్శనం కల్పించడమే ప్రధాన లక్ష్యం కావాలని, టీటీడీ భక్తుల పోర్టల్‌ను ఆర్టీజీఎస్‌తో అనుసంధానించాలని దిశానిర్దేశం చేశారు. తిరుపతిలోని స్విమ్స్, రుయా, బర్డ్ ఆస్పత్రులను అనుసంధానం చేసి, వాటిని ఒక



మోడల్‌గా అభివృద్ధి చేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశించారు. పుట్టపర్తి శ్రీ సత్యసాయి ఆస్పత్రుల తరహాలో అత్యుత్తమ నిర్వహణ ప్రమాణాలతో వీటిని తీర్చిదిద్దాలని సూచించారు.


పతాకం న్యూస్

APTEL/25/A2082

PATHAKAM NEWS TELEGU DAILY | తెలుగు దినపత్రిక

ధర్మం కోసం పోరాటం చేస్తున్నా..

అవినీతి, అక్రమాలను బయటకు తీస్తున్నా..

పతాకం న్యూస్‌కు సహకరించగలరు

సంవత్సరం చందా రూ. 2000

PATHAKAM NEWS

State Bank of India

A/c No: 44576280686

IFSC:SBIN00021297

DUVVADA BRANCH

APTEL/25/A2082
పతాకం న్యూస్
PATHAKAM NEWS TELEGU DAILY
తెలుగు దినపత్రిక

# సంపాదకీయం

## మళ్లీ నిరాశే

కూర్చున్న కొమ్మను నరుక్కున్న అవివేకి మాదిరిగా కార్పొరేట్ ప్రపంచం దురాశ ధరిత్రిని దయనీయంగా మార్చేస్తోంది. ఏటా భారీగా పెరుగుతున్న ఉష్ణోగ్రతలు, విరుచుకుపడుతున్న తుపానులు, ముంచెత్తుతున్న నదులు, సముద్రాలు, క్షామాలు ఇలా ప్రకృతి గతి తప్పుతున్నా ఉపశమనం కల్పించే చర్యలు తీసుకునే కర్తవ్యం నుంచి అమెరికా పారిపోవడం క్షంతవ్యం కాదు. భూగోళానికి ఊపిరితిత్తులుగా భావించే అమెజాన్ అరణ్యాలు పెరుగుతున్న భూతాపం వల్ల ఏటా తగలబడుతూనే ఉన్నాయి. బ్రెజిల్‌లోని ఆ అడవులకు అత్యంత సమీపంలోని బెలెమ్ నగరంలో ముగిసిన ఐక్యరాజ్య సమితి వాతావరణ వార్షిక సదస్సు (కాప్ -30) లక్ష్యాల సాధనలో విఫలమైంది. గత ఏడాది బాకులో జరిగిన 29వ వాతావరణ సదస్సు విఫలం కావడంతో 30వ సదస్సుపై పెట్టుకున్న ఆశలను ధనిక దేశాలు వమ్ము చేశాయి. ఫలితంగా మళ్లీ నిరాశే మిగిలింది.

2015 నాటి పారిస్ కాప్ సదస్సు తీర్మానం ప్రకారం భూతాపాన్ని 1.5 డిగ్రీలకు పరిమితం చేయాలంటే మరో ఐదేళ్లు ఉద్గారాలను 45 శాతానికి తగ్గించాలి. వాతావరణ మార్పులను కట్టడి చేసేందుకు ఏటా 10 వేల కోట్ల డాలర్ల నిధులిస్తామన్న సంపన్న దేశాలు ముఖం చాటేశాయి. పారిస్ తీర్మానం నుంచి అమెరికా ఏకంగా తప్పుకుంది. బ్రిటన్, జపాన్, ఆస్ట్రేలియా, కెనడా తదితర దేశాలు అంతంతమాత్రపు నిధులతో సరిపెడుతున్నాయి. పారిస్ ఒప్పందంలోని 9.1 అధికరణం ప్రకారం వాతావరణ మార్పులను కట్టడి చేయడానికి ధనిక దేశాలు సాయం చేయాలి. ఈ చట్ట బద్ధ బాధ్యతను ఆ దేశాలు విస్మరిస్తున్నాయి. అరకొరగా చేస్తున్న సాయాన్ని కూడా రుణాల రూపంలో ఇస్తుండటంతో పేద దేశాలు అప్పుల కుప్పలుగా మారుతున్నాయి. ఈ నేపథ్యంలో తమకు గ్రాంట్ల రూపంలో సాయం ఇవ్వాలని ఆ దేశాలు డిమాండ్ చేస్తున్నాయి. గత కాప్‌లో ఏడాదికి 1.3 ట్రిలియన్ డాలర్ల సాయం కావాలని ఆ దేశాలు లెక్కలు తేల్చాయి. అయితే, 300 బిలియన్ డాలర్ల లక్ష్యాన్ని మాత్రమే తీసుకున్న ధనిక దేశాలు, ఆ మొత్తాన్ని కూడా పూర్తిస్థాయిలో సమకూర్చలేదు. మిగిలిన మొత్తానికి ప్రైవేటు రంగంపై ఆధారపడాలని గత సమావేశంలో ఆ దేశాలు సూచించడం తీవ్ర విమర్శలకు దారి తీసింది. తాజా సమావేశంలోనూ ఆర్థిక సాయం అంశం ఎక్కడ వేసిన గొంగళి అక్కడ మాదిరే ఉండటం గమనార్హం. 2035 నాటికి ఏడాదికి 1.3 ట్రిలియన్ డాలర్లను సమకూర్చే లక్ష్యానికి చేరుకుంటామని ధనిక దేశాలు ప్రకటించాయి. ఆచరణలో దీనిని కూడా ఏమాత్రం అమలు చేస్తారో చూడాల్సి ఉంది. ఇప్పటి మాదిరిగానే నిధుల కొరత ఉంటే 2035 కల్లా కార్బన్ డై ఆక్సైడ్ ఉద్గారాలు అదనంగా 180 కోట్ల టన్నుల మేర పెరుగుతాయని అంచనా. సంపన్న దేశాలు వెదజల్లుతున్న కర్బన ఉద్గారాల వల్ల ఏర్పడుతున్న ప్రకృతి విపత్తులను పేద దేశాలు అనుభవిస్తున్నాయి. గతంలో ఎన్నడూ లేని విధంగా వాతావరణ మార్పులకు గురైన వారికి ప్రాతినిధ్యం కల్పించాలని నిర్ణయించినా ఫలితం లేకపోయింది. అమెజాన్ ప్రాంతానికి చెందిన ఐదు వేల మంది వరకూ పౌర సమాజ సంస్థలు, యువజన గ్రూపులు, కార్యకర్తలు సదస్సుకు హాజరైనా, 360 మందికే చర్చించి, నిర్ణయాలు తీసుకునే బ్లూ జోన్‌లోకి అనుమతించారు. ఓటు హక్కు కల్పించకపోవడంతో వారు మౌన ప్రేక్షకుల్లా మిగిలిపోయారు. శిలాజ ఇంధనాలను తగ్గించేందుకు ఉద్దేశించిన సామూహిక సహకారం (బ్రెజిల్ భాషలో గ్లోబల్ ముటిరావో) నినాదం తాజాగా ముందుకువచ్చింది. 80కిపైగా దేశాలు ఈ ప్రతిపాదనను సమర్థించాయి. అమెరికా గైర్హాజరు, సౌదీ అరేబియా, రష్యా, ఇతర ప్రధాన శిలాజ ఇంధన ఉత్పాదక దేశాల వ్యతిరేకతతో ఈ నినాదం ముందుకు వెళ్లలేదు. చివరికి ఈ ఒప్పందం నుంచి శిలాజ ఇంధనాన్ని దశల వారీగా రద్దు చేయాలన్న ప్రస్తావన సైతం తొలగించారంటే ఎవరి ప్రయోజనాలకు పెద్దపీట వేశారో అర్థం చేసుకోవచ్చు. స్వచ్ఛంద ప్రతిజ్ఞల (బెలెమ్ ప్రతిజ్ఞ)ల ద్వారా లక్ష్యాన్ని పూర్తిచేస్తామని జపాన్, ఇండియా, బ్రెజిల్ వంటి దేశాలు ప్రకటించడం మంచిదే అయినా ఇతర దేశాలు సహకరించి, ఒప్పందంగా మారివుంటే ప్రయోజనకరంగా ఉండేది. అభివృద్ధి చెందుతున్న, పేద దేశాలకు పునర్వినియోగ ఇంధన వనరుల దిశగా మళ్లేందుకు చైనా, భారత్, బ్రెజిల్ వంటి దేశాలు ముందుకు రావడం ఆహ్వానించదగిన పరిణామం.స్వప్రయోజనాలపైనే దృష్టి పెట్టి ప్రపంచం గురించి ఆలోచించకపోతే ముప్పు అందరిదీ అని సంపన్న దేశాలు గ్రహించాలి.

### దేశవ్యాప్తంగా 2 కోట్లకు పైగా
# ఆధార్ కార్డుల రద్దు
### మరణించిన వారి ఆధార్ నంబర్లను రద్దు: యూఐడీఏఐ




**న్యూఢిల్లీ, పతాకం న్యూస్:** దేశవ్యాప్తంగా మరణించిన వ్యక్తులకు సంబంధించిన 2 కోట్లకు పైగా ఆధార్ నంబర్లను రద్దు (డీయాక్టివేట్) చేసినట్లు భారతీయ విశిష్ట గుర్తింపు ప్రాధికార సంస్థ (యూఐడీఏఐ) బుధవారం వెల్లడించింది. ఆధార్ డేటాను ప్రక్షాళన చేయడంతో పాటు, వివరాల దుర్వినియోగాన్ని అరికట్టే లక్ష్యంతో ఈ చర్యలు చేపట్టినట్లు స్పష్టం చేసింది. గత ఏడాది జనవరి నుంచే జాతీయ సమాచార ప్రక్షాళన ప్రక్రియలో భాగంగా ఈ డీయాక్టివేషన్ ప్రక్రియ కొనసాగుతోందని యూఐడీఏఐ తెలిపింది. ఇందుకోసం రిజిస్ట్రార్ జనరల్ ఆఫ్ ఇండియా, కేంద్ర ప్రభుత్వ మంత్రిత్వ శాఖలు, వివిధ రాష్ట్ర ప్రభుత్వాల నుంచి మరణాలకు సంబంధించిన సమాచారాన్ని సేకరించి, దాని ఆధారంగా ఆధార్ నంబర్లను రద్దు చేస్తున్నట్లు వివరించింది. ఈ ప్రక్రియ ద్వారా ఆధార్ డేటాబేస్ సమగ్రతను కాపాడటమే తమ ప్రధాన ఉద్దేశమని పేర్కొంది. అంతేకాకుండా, మరణించిన వ్యక్తి కుటుంబ సభ్యులు కూడా వారి ఆధార్ నంబర్‌ను రద్దు చేయడానికి అవకాశం కల్పించినట్లు యూఐడీఏఐ సూచించింది. చనిపోయిన వ్యక్తి మరణ ధ్రువీకరణ పత్రాన్ని 'మై ఆధార్' వెబ్‌సైట్‌లో అప్‌లోడ్ చేసి, ఆధార్ రద్దు కోసం సులభంగా దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపింది.

### విద్యా కాషాయికరణను
# తిప్పికొట్టండి : ఐషి ఘోష్



**విజయనగరం, పతాకం న్యూస్:** కేంద్రంలో మోడీ ప్రభుత్వం, ఆర్ఎస్ఎస్ కలిసి విద్యా కాషాయికరణ చేస్తున్నాయని, దీనికి వ్యతిరేకంగా విద్యార్థి లోకం ఉద్యమించాలని ఎస్ఎఫ్ఐ అఖిల భారత సహాయ కార్యదర్శి, జె ఎన్ యు ఎస్ యు మాజీ అధ్యక్షురాలు ఐషిఘోష్ పిలుపునిచ్చారు. గురువారం ఎస్ ఎఫ్ ఐ 33వ జిల్లా మహాసభలు సందర్భంగా స్తానిక ఆర్టీసీ కాంప్లెక్స్ నుంచి వేలాది మంది విద్యార్థులతో భారీ ర్యాలీ నిర్వహించారు. ర్యాలీ ఆర్టీసీ కాంప్లెక్స్ నుంచి పెద్ద చెరువు రోడ్డు, బాలాజీ జంక్షన్ మీదుగా గురజాడ కళాభారతి ఆడిటోరియం వరకు జరిగింది. అనంతరం ఎస్ ఎఫ్ ఐ జిల్లా అధ్యక్షులు డి.రాము అధ్యక్షతన జరిగిన బహిరంగ సభలో ఎస్ ఎఫ్ ఐ అఖిల భారత సహాయ కార్యదర్శి ఐషి ఘోష్ మాట్లాడుతూ దేశ వ్యాప్తంగా కేంద్రంలో మోడీ ప్రభుత్వం విద్యారంగాన్ని వ్యాపార పరం, కాషాయికరణ చేస్తుందన్నారు. విద్యారంగంలో నేడు ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ విద్యార్థులు చదువుకు దూరమా అవుతున్నారన్నారు. ఆర్ ఎస్ ఎస్, బిజెపి ఎజెండా మనుస్మృతి ఎజెండాను అమలు చేస్తున్నారన్నారు. కేంద్రం ప్రభుత్వం రీమాంబెర్స్మెంట్, స్కాలర్షిప్ ఇవ్వడం లేదన్నారు. ఎన్ ఈ పి ద్వారా ప్రభుత్వ విద్యారంగాన్ని నిర్వీర్యం చేస్తుందన్నారు. దేశంలో విద్యారంగంలో మత బావలను చూపించడంలో భాగంగా విద్యార్థులు మధ్య ఐక్యతను దెబ్బతీసే విధంగా విద్యా రంగంలో మార్పులు చేస్తున్నారన్నారు. మనువాద సిద్ధాంతాలను అమలు చేయడంలో బాగంగా విద్యారంగంలో అనేక మార్పులు తీసుకోచే ప్రయత్నం చేస్తున్నారన్నారు. ఆంధ్రా రాష్ట్రంలో పి పి పి మోడల్ లో విద్యారంగాన్ని ప్రైవేటుపరం చేస్తున్నారన్నారు. విద్యారంగంలో ఆర్ ఎస్ ఎస్ విభాగానికి చెందిన వారిని వైస్ చాన్సలర్లుగా, ప్రిన్సిపాల్ గా నియమిస్తున్నారన్నారు. కాలేజీల్లో ఎన్నికలు లేకుండా ప్రజాస్వామ్యాన్ని నిర్వీర్యం చేస్తున్నారన్నారు. విద్యా సంస్థలను పోలారైజ్ చేస్తున్నారన్నారు. ఎవరెన్ని చేసినా విద్యార్థి హక్కులు కోసం,ప్రభుత్వ విద్యారంగం కోసం ఎస్ ఎస్ ఐ పోరాడుతుందన్నారు. విజయనగరం జిల్లాలో కొన్ని ప్రాంతాల్లో గిరిజన సంక్షేమ వసతి గృహాలును పరిశీలిస్తే కలుషిత నీరు విద్యార్థులు తాగుతున్నారన్నారు. అందుకునిదర్శనం ఇటీవల జిల్లా లో విద్యార్థులు మరణించడం వంటి సంఘటనలు కారణమన్నారు. మంత్రులు, ప్రభుత్వం ఏమి చేస్తుందనీ ప్రశ్నించారు. ఇటువంటి వాటిని ఎస్ ఎఫ్ ఐ చూస్తూ ఊరుకోదన్నారు. విద్యార్థులు సమస్యలు కోసం రాజీలేని పోరాటం చేస్తుందన్నారు. మెరుగైన దేశం కోసం, రాష్ట్రం కోసం సమాజ సమాజం కోసం ఎస్ ఎస్ ఐ పోరాడతుందన్నారు. అనంతరం ఎస్ ఎఫ్ ఐ రాష్ట్ర అధ్యక్షులు పి.రామ్మోహనరావు మాట్లాడుతూ ప్రభుత్వం ప్రభుత్వ విద్యా రంగం, పేద విద్యార్థులు పట్ల వివక్షపూరితంగా వ్యవహరిస్తుందన్నారు. ర్యాలీకి అనుమతి ఇవ్వకపోతే సునామి సృష్టిస్తామని హెచ్చరించామన్నారు. ముఖ్యమంత్రి విద్యార్థులతో మాక్ అసెంబ్లీ నిర్వహించారు. మాక్ అసెంబ్లీలో విద్యార్థులు అనేక సమస్యలపై మాట్లాడటం జరిగిందన్నారు. అవన్నీ ప్రభుత్వ రంగంలో నెలకొని ఉన్నాయన్నారు. విద్యార్థి సంఘాలకు ఎన్నికలు రద్దు చేశారు. రాజకీయాలు కేవలం చంద్రబాబుకు అయనా కుమారుడికేనా సామాన్యులకు అవసరం లేదా అని ప్రశ్నించారు. ఫీజు రియంబర్సుమెంట్ విడుదల చేయడం లేదన్నారు.వసతి గృహాలుకు మెస్ ఛార్జీలు పెంచడం లేదు. గిరిజన విద్యార్థులు మరణిస్తుంటే మంత్రికి కనిపించలేదా అని ప్రశ్నించారు. కరికులం పేరుతో మా బుర్రలు తినేస్తున్నారని అన్నారు. చదువుతో పాటు ఆటలు, క్రీడలు అవసరమన్నారు. సమాజం గురించి తెలుసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. రాజుల కుటుంబం పేదలకు చదువు కోసం 18 వేలు ఎకరాల్లో విద్యా సంస్థలు పెడితే, వాటిని మూసేసి నేడు ఆస్తులు అమ్మేసి పేదలకు చదువును దూరం చేస్తున్నారన్నారు. విజయనగరం ఎమ్మెల్యే నాడు ఏర్పాటు చేసిన విద్యా సంస్థలను నేడు వ్యాపారమయం చేసి అమ్ముకుంటున్నారన్నారు.

డిల్లీలో స్వచ్ఛమైన గాలి కోసం విద్యార్థులు నిరసన తెలిపతే అరెస్టులు చేస్తున్నారన్నారు. ఇటువంటి చర్యలకు పాల్పడితే తిరుగుబాటు తప్పదని హెచ్చరించారు. మెడికల్ కాలేజీలు ప్రైవేటీకరణ చేస్తున్నారు, డిగ్రీ కళాశాలలో అధ్యాపకులు లేరు, జూనియర్ కళాశాలలో మౌలిక సదుపాయాలు లేవన్నారు. ఎక్కువ రోజులు ఇటువంటి ఆటలు సాగవని హెచ్చరించారు.

### బంగాళాఖాతంలో బలపడిన వాయుగుండం..
# 12 గంటల్లో తుపానుగా మార్పు



**అమరావతి, పతాకం న్యూస్:** బంగాళాఖాతంలో ఏర్పడిన వాయుగుండం మరింత బలపడి తీవ్ర వాయుగుండంగా మారింది. నైరుతి బంగాళాఖాతంలో, శ్రీలంక తీరానికి సమీపంలో కేంద్రీకృతమైన ఈ వాయుగుండం రాబోయే 12 గంటల్లో తుపానుగా మారే అవకాశం ఉందని విపత్తుల నిర్వహణ సంస్థ వెల్లడించింది. దీని ప్రభావంతో ఆంధ్రప్రదేశ్‌లోని పలు ప్రాంతాల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని హెచ్చరించింది. ప్రస్తుతం ఉత్తర-వాయువ్య దిశగా కదులుతున్న ఈ వ్యవస్థ, రాబోయే 48 గంటల్లో (నవంబర్ 29 సాయంత్రం లేదా 30 ఉదయం నాటికి) ఉత్తర తమిళనాడు, పుదుచ్చేరి, దానికి ఆనుకుని ఉన్న దక్షిణ కోస్తాంధ్ర తీరానికి చేరువయ్యే అవకాశం ఉందని అధికారులు అంచనా వేస్తున్నారు. ఈ తుపాను ప్రభావంతో శని, ఆది, సోమవారాల్లో దక్షిణ కోస్తా, రాయలసీమ ప్రాంతాల్లో అక్కడక్కడా భారీ వర్షాలు కురుస్తాయని విపత్తుల సంస్థ తెలిపింది. ముఖ్యంగా శని, ఆదివారాల్లో చిత్తూరు, తిరుపతి, నెల్లూరు, ప్రకాశం, వైఎస్ఆర్ కడప, అన్నమయ్య, శ్రీ సత్యసాయి జిల్లాల్లో భారీ నుంచి అతిభారీ వర్షాలు పడే అవకాశం ఉందని పేర్కొంది. ఈ నేపథ్యంలో, మత్స్యకారులు సముద్రంలోకి వేటకు వెళ్లవద్దని అధికారులు హెచ్చరికలు జారీ చేశారు. అదేవిధంగా, ప్రభావిత జిల్లాల రైతులు పంట నష్టం జరగకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.

# ఏపి, తెలంగాణ సహా దేశవ్యాప్తంగా మెడికల్ కాలేజీల్లో ఈడీ సోదాలు





**న్యూఢిల్లీ, పతాకం న్యూస్:** రెండు తెలుగు రాష్ట్రాలు ఏపి,తెలంగాణ, మెడికల్ కాలేజీలతో పాటు దేశవ్యాప్తంగా ఈడీ గురువారం సోదాలు జరిపింది. మహారాష్ట్ర, మధ్యప్రదేశ్, ఛత్తీస్‌గఢ్, గుజరాత్, రాజస్థాన్, బీహార్, ఉత్తరప్రదేశ్, ఢిల్లీతో పాటు చుట్టుపక్కల 15 ప్రాంతాల్లో ఏకకాలంలో దాడులు నిర్వహించినట్లు ఇడి అధికారులు తెలిపారు. ఈ ఏడాది జూన్ 30న సిబిఐ నమోదు చేసిన కేసు ఆధారంగా మనీలాండరింగ్ నిరోధకచట్టం (పిఎంఎల్ఎ) దర్యాప్తులో భాగంగా సోదాలు జరిపారు. మెడికల్ కాలేజీల తనిఖీకి సంబంధించిన రహస్య సమాచారాన్ని ఆ కాలేజీలకు చెందిన నిర్వాహకులు మరియు మధ్యవర్తులకు వెల్లడించడానికి బదులుగా లంచాలు చెల్లించారని, దీంతో వారు పరిమితులను మార్చి మెడికల్ కాలేజీల్లో విద్యా కోర్సులను నిర్వహించేందుకు అనుమతి పొందేందుకు వీలు కలిగిందని పేర్కొన్నారు. సోదాల సమయంలో పలు రాష్ట్రాల్లోని ఏడు మెడికల్ కాలేజీలు, సిబిఐ ఎఫ్ఐఆర్‌లో నిందితులుగా పేర్కొన్న కొన్ని ప్రైవేట్ వ్యక్తులు ఉన్నారు.

## సమస్యల పరిష్కారమే ధ్యేయంగా 'ప్రజాదర్బార్': పెద్దిరాజు



**రాజవొమ్మంగి, పతాకం న్యూస్:** సమస్యల పరిష్కారమే ధ్యేయంగా ప్రజా దర్బార్ నిర్వహించబడుతుందని మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు, ఆంధ్ర ప్రదేశ్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ అండ్ ఇండస్ట్రియల్ కార్పొరేషన్ డైరెక్టర్ గొల్లపూడి పెద్దిరాజు అన్నారు. నేడు మండల పరిషత్ కార్యాలయంలో ఉదయం 10 గంటలకు జరగబోయే ప్రజాదర్బార్ కార్యక్రమానికి కూటమి నాయకులు, టిడిపి, బిజెపి, జనసేన కార్యకర్తలు, అన్ని డిపార్ట్మెంట్ల అధికారులు, స్టేట్ నామినేటెడ్ డైరెక్టర్లు, ఏఎంసీ చైర్మన్, డైరెక్టర్లు, జడ్పిటిసి, ఎంపీటీసీలు, సొసైటీ చైర్మన్, సభ్యులు, సర్పంచులు వార్డు మెంబర్లు అందరూ ఈ కార్యక్రమంలో పాల్గొని తమ తమ పంచాయతీలలోని, గ్రామాలలో కొలువై ఉన్న సమస్యలను ఇక్కడ వివరించి పరిష్కారమే ధ్యేయంగా ఈ ప్రజా దర్బార్లో వివరించి పరిష్కారం పొందాలని తెలిపారు.

## మృతిచెందిన ఫీల్డ్ అసిస్టెంట్ కుటుంబానికి ఆర్థిక సహాయం



**రాజవొమ్మంగి, పతాకం న్యూస్:** రాజవొమ్మంగి మండలం కొండపల్లి గ్రామపంచాయతీ ఫీల్డ్ అసిస్టెంట్ సూరిబాబు ఇటీవల అనారోగ్య సమస్యలతో మృతి చెందారు. వారి కుటుంబాన్ని ఆదుకోవాలని ఉద్దేశంతో గురువారం నాడు రాజవొమ్మంగి ఉపాధి హామీ సిబ్బంది 18వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని మండల ప్రజా పరిషత్ అభివృద్ధి అధికారి ఎల్ యాదగిరిశ్వరరావు ద్వారా మృతని కుటుంబానికి అందజేశారు,

ఈ కార్యక్రమంలో సర్పంచి కుంజం జగన్నాథం, మండల అడిషనల్ ప్రోగ్రాం ఆఫీసర్ శ్రీనివాస్, టెక్నికల్ అసిస్టెంట్లు మరియు ఫీల్డ్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

# సీఐటీయూ 18వ అఖిల భారత మహాసభ జయప్రదం చేయాలి




**అరకులోయ, పతాకం న్యూస్:** సిఐటియు అఖిల భారత 18వ మహాసభలను జయప్రదం చేయాలని గోడపత్రిక సిఐటియు మండల కన్వీనర్ జెన్నీ భగత్ రామ్ ఆధ్వర్యంలో గోడపత్రిక ఆవిష్కరణ చేయడం జరిగింది. కార్మిక హక్కులను కాలరాస్తున్న కేంద్ర ప్రభుత్వం నాలుగు కార్మిక చట్టాలను ఆమోదించింది. కార్మికులు పోరాడి, ప్రాణాలు అర్పించి సాధించుకున్న 44 చట్టాలను నిర్వీర్యం చేస్తూ, వాటిని నాలుగు కోడ్‌లలో మార్చి కార్మికులను వెట్టిచాకిరి చేయించాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సిద్ధమయ్యాయి. ఈ విధానాలకు వ్యతిరేకంగా విశాఖపట్నంలో డిసెంబర్ 31 నుంచి జనవరి 4 వరకు జరిగే బహిరంగ సభకు కేరళ ముఖ్యమంత్రి ముఖ్య అతిథిగా హాజరవుతున్నారని తెలిపారు. కార్మిక వర్గం మొత్తం వచ్చి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి. సిఐటియు 18వ అఖిల భారత మహాసభను జయప్రదం చేయాలని కార్మికులకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిఐటియు మండల నాయకుడు వి.సింహాద్రి, డాడి రాజు, డి.ఓనాది, చెట్టి బురుందా, ఎస్.కమల, శివాజీ, రంభ, తులమ్మ తదితరులు పాల్గొన్నారు.

## సికింద్రాబాద్-అనకాపల్లి మధ్య ప్రత్యేక రైళ్లు




**అనకాపల్లి, పతాకం న్యూస్:** ప్రయాణికుల రద్దీని దృష్టిలో ఉంచుకొని సికింద్రాబాద్-అనకాపల్లి మార్గంలో 34 ప్రత్యేకరైళ్లను నడుపుతున్నట్లు దక్షిణమధ్యరైల్వే ప్రకటించింది. డిసెంబరు 4నుంచి వచ్చే ఏడాది మార్చి 26 వరకు సికింద్రాబాద్ నుంచి ప్రతి గురువారం సికింద్రాబాద్ నుంచి ప్రత్యేకరైలు(07055 నెంబర్) అనకాపల్లికి బయల్దేరనుంది. డిసెంబరు 5వ తేదీ నుంచి మార్చి 27 వరకు ప్రతీ శుక్రవారం అనకాపల్లి నుంచి ప్రత్యేక రైలు ( 07056 నెంబర్) నడుస్తాయని తెలిపారు. మార్గమధ్యంలో చర్లపల్లి, నల్గొండ, మిర్యాలగూడ, నడికూడి, పిడుగురాళ్ల, సత్తెనపల్లి, గుంటూరు, విజయవాడ, ఏలూరు, తాడేపల్లి గూడెం, నిడదవోలు, రాజమండ్రి, సామర్లకోట, అన్నవరం, తుని, ఎలమంచిలి స్టేషన్లలో ఆగుతాయని సీపీఆర్ఓ శ్రీధర్ తెలిపారు.

## ఉచిత కంటి వైద్య శిబిరాలను ప్రజలు సద్వి నియోగం చేసుకోవాలి: పోతురాజు



**చింతపల్లి, పతాకం న్యూస్:** ఉచిత కంటి వైద్య శిబిరాలను కంటి సమస్యలు ఉన్న ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని జడ్పిటిసి సభ్యుడు పోతురాజు బాలయ్య అన్నారు. స్థానిక గిరిజన సంక్షేమ బాలుర ఆశ్రమ వసతి గృహ ఉన్నత పాఠశాల (2)లో నైస్ ఫౌండేషన్, షిఫా సహకారంతో ఎల్వి ప్రసాద్ కంటి ఆసుపత్రి వైద్యులు, వైద్య సిబ్బంది ఆధ్వర్యంలో మెగా ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన జడ్పిటిసి బాలయ్య ఆశ్రమ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు కొర్ర అర్జున్ తో కలసి కంటి వైద్య శిబిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన కూడా కంటి వైద్య పరీక్షలు చేయించుకున్నారు. అదే క్రమంలో బాలుర ఆశ్రమ పాఠశాల విద్యార్థులే గాక, బాలికల ఆశ్రమ పాఠశాల విద్యార్థులకు కంటి వైద్య పరీక్షలు నిర్వహించారు. విద్యార్థులతోపాటు ఉపాధ్యాయులు, కంటి సమస్యలతో బాధపడుతున్న పలువురు గిరిజనులు, పాత్రికేయులు, ఇతరులు సుమారు వంద మందికి పైగా కంటి వైద్య పరీక్షలు చేయించుకున్నారు. వారిలో పదిమందికి శస్త్ర చికిత్సలు అవసరమని వైద్యులు గుర్తించారు. వారిని ఎల్వి ప్రసాద్ కంటి వైద్యాలయానికి బుధవారం తీసుకు వెళ్లి ఉచితంగా శస్త్ర చికిత్సలు నిర్వహించనున్నట్లు వైద్యులు తెలిపారు. ఈ కార్యక్రమంలో నైస్ ఫౌండేషన్ ప్రాజెక్ట్ అధికారి బి జగన్నాథరావు, అకౌంటెంట్ రాజు, జూనియర్ ప్రోగ్రామ్ అధికారి శ్రీనివాస్, సెఫా ( సి ఈ ఎఫ్ హెచ్ ఏ) ఆర్గనైజేషన్ అధికారులు, ఎన్ ఎం డబ్ల్యు ( ఎం ఎస్) ఫీల్డ్ సూపర్ వైజర్స్, ఎల్వి ప్రసాద్ కంటి ఆసుపత్రి వైద్యులు, వైద్య సిబ్బంది, అధిక సంఖ్యలో కంటి సమస్యలతో బాధపడుతున్న రోగులు హాజరయ్యారు. కార్యక్రమ విజయ వంతానికి సహకరించిన ఆశ్రమ వసతి గృహ ఉన్నత పాఠశాల (2) ప్రధానోపాధ్యాయునితో పాటు ఉపాధ్యాయులకు, సహకరించిన ఎల్వి ప్రసాద్ వైద్యులు, వైద్య సిబ్బందికి నైస్ ఫౌండేషన్, సెఫా బృందం సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.

## కొండపల్లి పాడు పాఠశాలలో ఉపాధ్యాయుల నియామకాలు చేయాలి



**జీకే వీధి, పతాకం న్యూస్:** అల్లూరి జిల్లా జీకే వీధి మండలం మొండిగడ్డ పంచాయతీ కొండపల్లి పాడు గ్రామంలో ప్రభుత్వ పాఠశాలలో సుమారు 52 మంది విద్యార్థులు ఉన్న మా గ్రామంలో ఉపాధ్యాయులు లేరని భాషా వాలంటరీ కొనసాగిస్తున్నారని గ్రామస్తులు ఆవేదన చెందుతున్నారు. గత నెల లో మా కొండపల్లి పాడు స్కూల్లో ఉన్న ఉపాధ్యాయులు నూకరాజు పదవి విరమణ చేయడం జరిగింది, పదవి విరమణ చేసి నెల రోజులైనా కూడా మా గ్రామంలో అధికారులు మరొక ఉపాధ్యాయులను నియమించలేదని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. దయచేసి మా గ్రామంలో 52 మంది పిల్లలు ఉన్నారు. పిల్లల చదువుని వాళ్ళ భవిష్యత్తుని దృష్టిలో పెట్టుకొని వెంటనే మా ఊరి పాఠశాలలో ఉపాధ్యాయుడిని నియమించాలని అధికారులను కోరారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు అడపా సత్తిబాబు, మొండిగెడ్డ బోయిన రామారావు మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.

## మారుమూల గ్రామాలకు రోడ్లే ప్రథమ ప్రాధాన్యత: సునీత



**దుంబ్రిగూడ, పతాకం న్యూస్:** "రోడ్డు లేని మారుమూల గ్రామాల్లో రోడ్లు నిర్మించడమే మా ప్రధాన లక్ష్యం" అని గసభ గ్రామ పంచాయతీ సిపిఎం సర్పంచ్ పి. సునీత అన్నారు. ఈ మేరకు జంగిడివలస గ్రామంలో రూ.3 లక్షల 15వ ఆర్థిక సభ నిధులతో సీసీ రోడ్డు నిర్మాణ పనులను బుధవారం ఆమె కొబ్బరికాయ కొట్టి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, నాణ్యతా ప్రమాణాలకు ఎటువంటి రాజీ లేకుండా పనులు పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. గ్రామ ప్రజలు కూడా ఈ అభివృద్ధి కార్యక్రమాలకు పూర్తి సహకారం అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో గసభ మాజీ సర్పంచ్ పాంగి సురేష్ కుమార్, వార్డు సభ్యులు పి. సత్యనారాయణ, కిల్లో కృష్ణ, ఫీల్డ్ అసిస్టెంట్ వి. మోసెస్, పద్మ బాస్కరరావు, సిపిఎం నాయకులు పాంగి దొరబాబు, గ్రామ పెద్దలు, మహిళలు పాల్గొన్నారు.


## 'ఏసీబీకి వలలో చిక్కిన అవినీతి అధికారి'

### లంచం తీసుకుంటూ దొరికిపోయిన మారేడుపూడి వీఆర్ఓ సూర్యనారాయణ



**అనకాపల్లి, పతాకం న్యూస్:** జిల్లా కేంద్రం అనకాపల్లి మండలం మారేడుపూడి విఆర్ఓ ఏసీబీకి చిక్కాడు. అక్కిరెడ్డిపాలెం పంచాయతీ ఇంచార్జ్ విఆర్ఓగా పనిచేస్తున్న ఎం. సూర్యనారాయణ అక్కిరెడ్డిపాలెం పంచాయతీలోని మూడున్నర ఎకరాల భూమికి సంబంధించి పాస పుస్తకాల జారీ కొరకు 30 వేలు లంచం డిమాండ్ చేయడంతో బాధితులు ఏసీబీని ఆశ్రయించారు. ఈరోజు 20 వేలు లంచం తీసుకుంటూ ఏసీబీకి కి రెడ్ హ్యాండెడ్ గా పట్టుపడ్డాడు.

## ఘనంగా మౌర్యసింహ పుట్టినరోజు వేడుకలు



**గోపాలపట్నం, పతాకం న్యూస్:** విశాఖ పశ్చిమ యువ నాయకుడు ప్రభుత్వ విప్ గణబాబు తనయుడు మౌర్యసింహ పుట్టినరోజు వేడుకలు గురువారం (రాష్ట్ర వేలమ కార్పొరేషన్ డైరెక్టర్ సి. హెచ్ రామ్మోహన్ నాయుడు) ఆధ్వర్యంలో ఘనంగా కేక్ కట్ చేసి యువ నాయకునికి సాల్వతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా అందరికీ అందుబాటులో ఉంటూ నిత్యం ప్రజా సేవలో మమేకమవుతూ తండ్రికి చేదోడు వాదోడుగా ఉంటున్న తెలుగుదేశం పార్టీ కి యువ నాయకుడు మౌర్యసింహ భవిష్యత్తులో ఉన్నత శిఖరాలు అధిరోహించి తండ్రికి మించిన తనయుడుగా పేరు తెచ్చుకోవాలని కొనియాడారు. ష కార్యక్రమంలో 59వ వార్డు పలువురు కార్యకర్తలు,యువత పెద్ద ఎత్తున పాల్గొని శుభాకాంక్షలు తెలిపారు..

## గిరిజన సంఘం ఆధ్వర్యంలో కొండపోడు పట్టాకొరకు సర్వే



**అరకులోయ, పతాకం న్యూస్:** మండల కేంద్రంలోని బస్కి పంచాయితీకి చెందిన కొర్రగుడ, కొంత్రయిగూడ, గుగ్గుడు, మొర్రిగూడ గ్రామ రైతులు కొండపోడు పట్టాల కోసం దరఖాస్తు చేశారు. ఈ నెల 7 నవంబర్ 2025న ఆదివాసీ గిరిజన సంఘం నాయకులైన బురిడీ.దశరద్, సమర్ధి.బాబురావు, పెసా ఉపాధ్యక్షులు కొర్రా.మార్థండ్ రావు ఆధ్వర్యంలో పాడేరు ఐటీడీఏ కార్యక్రమంలో ఈ దరఖాస్తులు సమర్పించబడ్డాయి. దీనికి స్పందించిన సంబంధిత అధికారులు మండల సర్వేయర్‌ను పంపి సర్వే ప్రక్రియను ప్రారంభించారు. ఈ చర్యకు ఆదివాసీ గిరిజన సంఘం తరపున ధన్యవాదాలు తెలిపింది. మిగిలిన గ్రామాల రైతులలో హక్కుల కోసం పోరాడాలనుకునే వారు అరకువేలి మండలం గిరిజన సంఘం నాయకులను సంప్రదించవచ్చని సంఘం పిలుపునిచ్చింది. ఈ కార్యక్రమంలో గిరిజన సంఘం మండల అధ్యక్షులు, బస్కి పంచాయితీ మాజీ ఎంపీటీసీ బురిడీ.దశరద్, ఆర్ ఓ ఎఫ్ ఆర్ మండల సర్వేయర్ కొర్ర.బుద్ర, గిరిజన సంఘం నాయకులు సమర్ధి.బాబురావు పాల్గొన్నారు.

## కరాటేలో చింతపల్లి ఏకలవ్య స్కూల్ విద్యార్థుల ప్రతిభ





**చింతపల్లి, పతాకం న్యూస్:** కాకినాడలో జరిగిన జేయు-జేఐటీఎస్ యు 6వ ఏపీ స్టేట్ ఛాంపియన్షిప్ టోర్నమెంట్‌లో చింతపల్లి ఏకలవ్య ఆదర్శ నివాస పాఠశాల విద్యార్థులు తమ ప్రతిభను మరోసారి చాటుకున్నారు. స్పారింగ్ విభాగంలో హోరాహోరీగా జరిగిన పోటీల్లో ఏకలవ్య అక్కతమ్ముళ్లు వరస పథకాలను సొంతం చేసుకుని స్కూల్‌కు ఘనత తెచ్చారు. 8వ తరగతి చదువుతున్న పాడి జాస్మినీ కృష్ణప్రియ అండర్-14,50 కేజీల విభాగంలో అద్భుత ప్రదర్శన చేసి మొదటి స్థానం (బంగారు పథకం)సాధించగా,6వ తరగతి విద్యార్థి పాడి లోహిత్ కృష్ణ అండర్-12, 30 కేజీల విభాగంలో చురుగ్గా పోటీచేసి రెండో స్థానం (సిల్వర్ పథకం) దక్కించుకున్నాడు. ఈ విజయాలతో ఇద్దరు విద్యార్థులు ఉత్తరాఖండ్‌లో జరగనున్న నేషనల్ లెవెల్ టోర్నమెంట్‌కు అర్హత సాధించారు. విద్యార్థుల ప్రతిభను అభినందించిన ప్రిన్సిపల్ మనోజ్ కుమార్ వారి కృషిని, కోచ్‌ల శ్రమను ప్రశంసిస్తూ భవిష్యత్తులో ఇంకా ఉన్నతస్థాయిలో రాణించాలని ఆకాంక్షించారు. చింతపల్లి ఏకలవ్య స్కూల్ విద్యార్థులు వరుస విజయాలతో కొనసాగుతున్న ఈ జోరు, ప్రాంతీయంగా ఆనందాన్ని నింపింది.

## రోడ్డు ప్రమాదంలో మరణించిన ఎంఈఓ కుటుంబానికి రాజవొమ్మంగి యుటిఎఫ్ చేయూత



**రాజవొమ్మంగి, పతాకం న్యూస్:** రాజవొమ్మంగి మండల విద్యాశాఖలో గతంలో మండల విద్యాశాఖ అధికారిగా విధులు నిర్వహించిన కురసం తాతబ్బాయి దొర ప్రస్తుతం వై రామవరం మండల విద్యాశాఖ అధికారిగా విధులు నిర్వహిస్తూ గత నెల 6వ తేదీన దురదృష్ట సాత్తు రోడ్డు ప్రమాదంలో అకాల మరణం చెందారు. ఆయన మరణం అనంతరం యుటిఎఫ్ రాజవొమ్మంగి మండల శాఖ ఉపాధ్యాయులు తీవ్ర మనస్థాపానికి గురై ఆయనపై ప్రత్యేకమైనటువంటి అభిమానంతో స్వచ్ఛందంగా పెదకార్యం రోజైన స్వచ్ఛందంగా సేకరించిన ఆర్థిక సహాయన్ని వారి కుటుంబ సభ్యులకు ఏజెన్సీ డీఈవో వై మల్లేశ్వరరావు , రంపచోడవరం.మండల విద్యాశాఖ అధికారి, రాజవొమ్మంగి మండల విద్యాశాఖ అధికారులు కె. సత్యనారాయణ దొర, టి.సూరయ్య రెడ్డి చేతుల మీదగా లక్ష రూపాయల అందజేసి వారి కుటుంబ సభ్యులకు మనోధైర్యాన్ని తెలియజేస్తూ భవిష్యత్తులో వచ్చే ఉద్యోగ ఆర్థిక రాయితీలకు మా వంతు పూర్తి మా వంతు పూర్తి సహాయ సహకారాలు అందిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో యుటిఎఫ్ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు సుబ్బారావు కానెం శ్రీను, జిల్లా కార్యదర్శి రమేష్ బాబు, జిల్లా ప్రత్యేక కార్యదర్శి బుజ్జయ్య, కుటుంబ సంక్షేమ బోర్డు డైరెక్టర్ పైడిమల్లి, జిల్లా కార్యవర్గ సభ్యులు వెంకటలక్ష్మి, అసోసియేట్ అధ్యక్షులు, అధ్యక్షురాలు, గొలగని శ్రీను, కోడూరి లోవరాజు, జిల్లా కౌన్సిలర్స్ మిరియాల సత్యవతి, పొట్టబోయిన రమణ, ఆడిటర్ మఠం శేఖర్ బాబు, మండలంలోని ఉపాధ్యాయులు ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## గాజువాక నియోజకవర్గ పద్మశాలిల ఆత్మీయ సమావేశం



**గాజువాక, పతాకం న్యూస్:** గాజువాక నియోజకవర్గం గాజువాక క్లబ్ లో అన్ని వార్డు లలోని పద్మశాలిల కుల నాయకుల ఆధ్వర్యంలో పప్పు రాజారావు అధ్యక్షతన గురువారం ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా నియోజకవర్గ స్థాయి పద్మశాలీల కుల పెద్దలు, పద్మశాలిల సమావేశం ఏర్పాటు చేసి ఆత్మీయ కలయిక ఏర్పాటు చేయాలని రాజకీయాలకి అతీతంగా అందరూ కలిసి పనిచేసి మన సామాజికవర్గ సమీకరణ చేయవలసిన అవసరం ఉందని పప్పు రాజారావు తెలిపారు. అందరి అభిప్రాయం మేరకు రాబోవు కాలంలో ఒకేమాటపై నడవాలని, మన సామాజికవర్గం ఆర్థికంగా, రాజకీయంగా,విద్య పరంగా అభివృధి జరిగేటట్టుగా మనము అందరము కృషి చేయాలని దాని నిమిత్తమే ఈ ఆత్మీయ సమావేశం ఏర్పాటు చేయడం జరిగిందని పెద్ద మనసుతో ఆలోచించాలని త్వరలో కలయిక తేదీ, సమావేశ ప్రాంతము, సమయము తెలియపర్చడం జరుగుతుంది అని పప్పు రాజారావు అన్నారు. ఈ కార్యక్రమములో చిక్కా సత్యనారాయణ ,రాపర్తి సుబ్బారావు , కొలిపాక అప్పారావు , తేడ్లపు సతీష్ , సేసెట్టి అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

## నత్తనడకన సాగుతున్న 'పీఎం జన్‌మన్ పథకం' ఇళ్ల పనులు



**శ్రీకాకుళం, పతాకం న్యూస్:** జిల్లాలో పీఎం జన్‌మన్ పథకం కింద మంజూరైన ఇళ్ల పనులు నత్తనడకన సాగుతున్నాయి. నిధులున్నా క్షేత్రస్థాయిలో పనులు మాత్రం ముందుకు సాగడం లేదు. చాలాచోట్ల పునాది దశ కూడా దాటలేదు. దీంతో గిరిజనుల సొంతింటి కల నెరవేరని పరిస్థితి ఏర్పడింది. తాజాగా వెల్లడైన అధికారిక నివేదికే ఇందుకు సాక్ష్యం. జిల్లాలో ప్రధానమంత్రి జన్జాతి ఆదివాసీ న్యాయ మహా అభియాన్ (పీఎం జన్‌మన్) పథకం కింద గిరిజనులకు 1,565 ఇళ్లు మంజూరయ్యాయి. వీటి నిర్మాణానికి రూ.37.40 కోట్ల నిధులు మంజూరయ్యాయి. కానీ, ఇప్పటివరకు కేవలం 129 గృహాలు మాత్రమే పూర్తయ్యాయి. ఈ పథకం ప్రారంభమై ఇన్నాళ్లవుతున్నా కనీసం 9 శాతం ఇళ్లు కూడా పూర్తి కాలేదంటే యంత్రాంగం పనితీరు ఎలా ఉందో అర్థం చేసుకోవచ్చు. 770 ఇళ్లు (సుమారు యాభై శాతం) ఇంకా ప్రారంభ దశలోనే (నాట్ స్టార్టడ్-ఎన్ఎస్) ఉన్నాయి. పలాస నియోజకవర్గంలో 195 ఇళ్లు మంజూరైతే ఇప్పటివరకు పూర్తయింది కేవలం రెండు గృహాలు మాత్రమే. అంటే 1 శాతం ప్రగతి కూడా లేదు. టెక్కలి నియోజకవర్గంలో పరిస్థితి మరీ ఘోరం. 48 ఇళ్లు మంజూరైతే ఇప్పటివరకు ఒక్కటి కూడా పూర్తి కాలేదు. పాతపట్నం నియోజకవర్గంలో 989 ఇళ్లకు గాను 110 పూర్తయ్యాయి. ఇంకా 453 గృహాల పనులు ప్రారంభమే కాలేదు. 426 ఇళ్లు వివిధ దశల్లో ఉన్నాయి. మందస మండలంలో 136 ఇళ్లకు ఒక్కటి కూడా పూర్తికాలేదు. మొత్తం ప్రాజెక్టు విలువ రూ. 37.40 కోట్లు. ఇప్పటివరకు ఖర్చు చేసింది రూ.9.87 కోట్ల (26 శాతం) నిధులు మాత్రమే. మిగిలిన నిధులు ఎప్పుడు ఖర్చు చేస్తారు..? ఇళ్లు ఎప్పుడు పూర్తి చేస్తారు? అన్నదానికి అధికారుల నుంచి సమాధానం లేదు. నిధుల కొరత లేదని ప్రభుత్వం చెబుతున్నా పనులు మాత్రం ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్నట్లుగా ఉన్నాయి. దీనికి కారణం అధికారుల పర్యవేక్షణ లోపమా? లేక కాంట్రాక్టర్ల నిర్లక్ష్యమా? అన్నది తెలియాల్సి ఉంది. ఇప్పటికైనా జిల్లా ఉన్నతాధికారులు పీఎం జన్‌మన్ పనులను పరుగులు పెట్టిస్తారో లేదో చూడాలి.

## ట్రాఫిక్ విధుల్లో రౌడీషీటర్లు.. రాచకొండ పోలీసుల వినూత్న ప్రయోగం!



**రాచకొండ, పతాకం న్యూస్:** నేర చరిత్ర ఉన్నవారిలో మార్పు తీసుకువచ్చి, వారిని సమాజ సేవలో భాగస్వాములను చేసేందుకు రాచకొండ పోలీసులు ఓ వినూత్న ప్రయోగానికి శ్రీకారం చుట్టారు. నిరంతరం నిఘా నీడలో ఉండే రౌడీషీటర్లతో ఇప్పుడు ట్రాఫిక్ నియంత్రణ విధులు నిర్వహిస్తున్నారు. వారిలో సామాజిక బాధ్యతను పెంపొందించి, నేర ప్రవృత్తికి దూరం చేయడమే ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశం. ఈ కార్యక్రమంలో భాగంగా బుధవారం తొలిసారిగా 60 మంది రౌడీషీటర్లు ట్రాఫిక్ విధుల్లో పాల్గొన్నారు. ఉప్పల్, ఎల్బీనగర్, కుషాయిగూడ పోలీస్‌స్టేషన్ల పరిధిలో ఒక్కో చోట 20 మంది చొప్పున వీరిని ఎంపిక చేశారు. వీరు ప్రధాన కూడళ్లలో ట్రాఫిక్‌ను నియంత్రించడంతో పాటు, వాహనదారులకు రోడ్డు భద్రతా నియమాలపై అవగాహన కల్పించారు. గత కొంతకాలంగా ఎలాంటి నేరాలకు పాల్పడకుండా, మంచి ప్రవర్తనతో ఉంటున్న వారిని గుర్తించి ఈ బాధ్యతలు అప్పగిస్తున్నారు. రాచకొండ పోలీస్ కమిషనర్ సుధీర్‌బాబు మాట్లాడుతూ, రౌడీషీటర్లలో మార్పు తీసుకురావడం ద్వారా మంచి పౌరులుగా తీర్చిదిద్దడమే తమ లక్ష్యమని తెలిపారు. ఈ కార్యక్రమం ద్వారా వారు నేరాలకు దూరంగా ఉంటూ మంచి జీవితం గడిపే అవకాశం ఉంటుందని అన్నారు. రానున్న రోజుల్లో మరింత మందిని ఈ కార్యక్రమంలో భాగస్వాములను చేస్తామని వివరించారు. ఈ ప్రయోగం ద్వారా నేరస్తులను సంస్కరించి, తిరిగి సమాజంలో గౌరవప్రదమైన జీవితం గడిపేలా చేయాలని పోలీసులు ఆశిస్తున్నారు.

## మాట నిలబెట్టుకున్న పెందుర్తి ఎమ్మెల్యే పంచకర్ల



**పరవాడ, పతాకం న్యూస్:** పరవాడ మండలం, పెదముషిడివాడ పంచాయతీ, పచ్చికొరివానిపాలెం గ్రామానికి ఎలక్షన్ టైంలో ఇచ్చిన మాట ప్రకారం వాటర్ ట్యాంక్ పనులను బుధవారం ప్రారంభించారు. ఈ వాటర్ ట్యాంక్ పనుల నిమిత్తం 19 లక్షలు రూపాయలు నిధులు మంజూరు చేసారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పంచకర్ల రమేష్ బాబుకి , స్థానిక ప్రజలు, గ్రామస్తులు కృతజ్ఞతలు తెలిపారు. అలాగే ఈ వాటర్ ట్యాంక్ కోసం ఎమ్మెల్యే నుండి నిధులు మంజూరు చేయించడం కోసం కష్టపడిన కరణం నర్సింగరావుకు పచ్చికోరివానిపాలెం గ్రామస్థులు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమానికి ఎంపిటిసి ఒమ్మి వెంకటరావు, బలిరెడ్డి అప్పారావు, ఉప సర్పంచ్ అలమండ వెంకట లక్ష్మీ, పరవాడ మండలం బీజేపీ అధ్యక్షుడు పిల్లా సతీష్, మాజీ టిడిపి అధ్యక్షుడు కోమటి వెంకట రమణ, పిల్లా అప్పారావు, బోండా అచ్చిబాబు, దాలిబోయిన దేముడు, బలిరెడ్డి అప్పారావు (కేబుల్), గోంతిన నాగేశ్వరరావు, పిల్లా తాతబ్బాయి, మల్లేశ్వరరావు, కిషోర్, అలమండ నారాయణరావు, రావాడ శివ శంకర్, ఉరిటి రమణ, జగదీష్, సత్యనారాయణ, నారిపిన్ని సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

## తెనాలి మధుర స్మృతులు ఎన్నటికీ మరువలేనివి: వెంకయ్య నాయుడు



**తెనాలి, పతాకం న్యూస్:** గడచిన ఐదు దశాబ్దాల కాలంలో వేరువేరు సందర్భాల్లో ఆంధ్ర ప్యారిస్ గా కీర్తి పొందిన తెనాలిలో గడిపిన క్షణాలు, ఇక్కడ వ్యక్తులతో పెన వేసుకున్న సాన్నిహిత్యం జీవితంలో ఎన్నటికీ మరువలేనివని భారత మాజీ ఉపరాష్ట్రపతి ముప్పవరపు వెంకయ్య నాయుడు అన్నారు. తెనాలి తో తనకు గల అనుబంధాన్ని ఒకసారి గుర్తు చేసుకున్నారు. పట్టణంలో ఓ కార్యక్రమంలో పాల్గొనేందుకు గురువారం ఇక్కడికి వచ్చిన వెంకయ్య నాయుడు ముందుగా మాజీ మంత్రి ఎడ్లపాటి వెంకట్రావు ఇంటికి వచ్చిన సందర్భంగా సీనియర్ జర్నలిస్టు నిమ్మరాజు చలపతిరావు మర్యాదపూర్వకంగా ఆయనను కలిశారు. 1980 నుంచి తెనాలిలో ఆంధ్ర పత్రిక విలేకరిగా, పలు ప్రైవేటు విద్యాసంస్థల్లో తెలుగు పండిట్ గా తాను పనిచేసిన విషయాన్ని ఈ సందర్భంగా నిమ్మరాజు గుర్తు చేశారు. ఆ సమయంలో వెంకయ్య నాయుడు బిజెపి ఉమ్మడి రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా, అధ్యక్షునిగా అనేకమార్లు తెనాలిలో పర్యటించారని అన్నారు. 1977 పార్లమెంటు ఎన్నికల్లో జనతా పార్టీ ఒంగోలు అభ్యర్థిగా పోటీ చేసిన సమయంలో తొలిసారిగా తన స్వస్థలమైన అమ్మనబ్రోలు వచ్చినప్పుడు వెంకయ్య నాయుడు తొలిసారి తనకు పరిచయమైనారని అప్పటినుంచి నేటి వరకు ఎంతో స్నేహపూర్వకంగా ఆత్మీయంగా తమ పరిచయం కొనసాగుతోందని చలపతిరావు తెలిపారు. ఈ సందర్భంగా వెంకయ్య నాయుడుని కలిసిన వారిలో ఎమ్మెల్సీ ఆలపాటి రాజేంద్రప్రసాద్, మాజీ మంత్రులు నన్నపనేని రాజకుమారి, మండలి బుద్ధ ప్రసాద్, డాక్టర్ కామినేని శ్రీనివాస్, టొబాకో బోర్డు మాజీ చైర్మన్ ఎడ్లపాటి రఘునాథ బాబు దంపతులు, తదితరులున్నారు.

## పలు పంచాయతీల్లో దయనీయంగా కుష్ఠు వ్యాధిగ్రస్థుల పరిస్థితి



**కురుపాం, పతాకం న్యూస్:** గిరిశిఖర గ్రామాల్లోని పలు పంచాయతీల్లో కుష్ఠు వ్యాధిగ్రస్థుల పరిస్థితి దయనీయంగా మారింది. వారికి ఎటువంటి వైద్య సేవలు, సంక్షేమ పథకాలు అందడం లేదు. దీంతో తోటి గిరిజనుల సాయంతోనే కాలం నెట్టుకొస్తున్నారు. తిత్తిరి పంచాయతీలో ఎగువ ఆవిరి, గూనిగూడ, ఎగువ కీడవాయి, కాగుమానుగూడ, పొడి పంచాతీయ భారతంగి తదితర గిరి శిఖర గ్రామాల్లో అధికంగానే వ్యాధిగ్రస్థులు ఉన్నారు. వారంతా గ్రామాలకు దూరంగా ఉంటున్నారు. సొంత ఖర్చులతోనే విజయనగరం, పార్వతీపురం, కురుపాం, నీలకంఠా పురం ఆసుపత్రులకు వెళ్లి వైద్యం చేయించుకుంటున్నారు. అయితే ప్రతినెలా వ్యయ ప్రయాసలకు గురై ఆసుపత్రులకు చేరుకోవాల్సి వస్తోంది. కనీసం డ్రెస్సింగ్ చేసుకునేందుకు అవసరమైన మందులు లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. మరోవైపు రోజురోజుకూ వ్యాధి ముదురడంతో కొంతమంది దివ్యాంగులుగా మారుతున్నారు. పరిస్థితి దారుణంగా ఉన్నా వారిని పట్టించుకునే వారే కరువయ్యారు. ప్రస్తుతం జిల్లాలో రోగుల గుర్తింపు కార్యక్రమం కొనసాగుతున్న నేపథ్యంలో ఇప్పటికైనా సంబంధిత ఉన్నతాధికారులు స్పందించాల్సి ఉంది. ఈ వ్యాధిగ్రస్థులకు అవసరమైన వైద్యం, భృతి అందించాల్సి ఉంది. ప్రత్యేక సదుపాయాలు కల్పించి.. పునారావాస కేంద్రాలకు తరలించాలని బాధితులు కోరుతున్నారు.

## వెదురు పెంపకంపై ప్రత్యేక శిక్షణ



**రాజవొమ్మంగి, పతాకం న్యూస్ :** నేటి నుండి అడ్డతీగల వైటీసీ నందు ఉదయం 9:30 నిమిషాల నుండి రాజవొమ్మంగి, అడ్డతీగల, వై రామవరం మండలాల వారికి వెదురు పెంపకంపై శిక్షణ జరుగుతోందని రాజవొమ్మంగి ఎంపీడీవో ఎల్ యాదగిరిశ్వరరావు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాజవొమ్మంగి మండలంలో గల15 పంచాయతీలలోని 34 గ్రామాల నుండి సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులు, పెస కమిటీ అధ్యక్షులు, ఉపాధ్యక్షులు, కార్యదర్శి, వివో ప్రెసిడెంట్, ఎస్ హెచ్ జి లీడర్, ఫారెస్ట్ కమిటీ మెంబర్ వీరందరూ అడ్డతీగల వైటీసీలో జరుగు వెదురు పెంపకంపై శిక్షణ కార్యక్రమానికి హాజరు కావాలని తెలిపారు

## నర్సీపట్నంలో భారీగా పెండింగ్ చలానాలు..పోలీసుల స్పెషల్ డ్రైవ్



**నర్సీపట్నం, పతాకం న్యూస్:** నర్సీపట్నం పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలో భారీగా పెండింగ్‌లో ఉన్న చలానాలను వాహనదారులు చెల్లించకుండా ఉండడంతో గురువారం పోలీసులు ప్రత్యేక డ్రైవ్ నిర్వహించారు. పట్టణ ఎస్ఐ రమేష్ ఆధ్వర్యంలో ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల వద్ద ఆకస్మిక వాహన తనిఖీలు చేపట్టి ప్రతి వాహనం రికార్డులను క్షుణంగా పరిశీలించారు. పెండింగ్ చలానాలను యుద్ధప్రాతిపదికన వసూలు చేస్తున్నామని ఎస్ఐ రమేష్ తెలిపారు. హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలని, ట్రాఫిక్ సిబ్బందికి వాహనదారులు సహకరించాలని సూచించారు.

## తోడు దొంగల్లా వీఆర్వోలు, దళారులు




**అనంతపురం, పతాకం న్యూస్:** అనంతపురం జిల్లా ఆత్మకూరు మండలం రెవిన్యూ కార్యాలయంలో జరుగుతున్న అవినీతి అంతా ఇంత కాదు. అధికారులు అడ్డం పెట్టుకుని కొందరు వీఆర్వోలు, దళారులు తోడు దొంగల్లా వ్యవహరిస్తూ, మండల రెవెన్యూ కార్యాలయంలోని వారి పెత్తనం ఆడింది ఆటగా పాడింది పాటుగా కొనసాగుతుంది. పూర్తి వివరాల్లోకి వెళితే ఆత్మకూరు మండల రెవెన్యూ కార్యాలయంలో కొందరు వీఆర్వోలు దళారులను అడ్డం పెట్టుకొని కమిషన్ల పర్వం సాగిస్తున్నారు. పట్టాదారు పాస్ పుస్తకాలు మార్చడం, రెవిన్యూ రికార్డుల్లో నమోదు చేయడం వంటి సమస్యలకు 50 వేలు, 75 వేలు అంటూ ఒక్కో సమస్యకు ఒక్కో రేటు చొప్పున దళారులను అడ్డం పెట్టుకుని వీఆర్వోలు డబ్బులు లాగుతున్నట్లు ఆరోపణలు బలంగా వినిపిస్తున్నాయి. అందులో రెవెన్యూ అధికారి మాత్రం చూసీ చూడు నట్టు వ్యవహరిస్తున్నారు. అంతేకాకుండా అధికారులకు సైతం ఈ ముడుపులు అందుతున్నట్లు విశ్వసినీయ సమాచారం. ఏది ఏమైనా ఏ ప్రభుత్వం వచ్చినా ప్రజలను రైతులను నట్టేట ముంచి, లాభార్జనే ధ్యేయంగా పనిచేస్తున్నాయని అర్థమవుతుంది. అధికారులు, రెవెన్యూ సిబ్బంది చేసే, దళారులు అవినీతి పనులకు, అధికారంలో ఉన్న పార్టీలకు చెడ్డ పేరు వస్తుందని ఆలోచన సైతం మరిచి కొందరు దళారులుగా మారి, స్వార్థ లాభాపేక్ష కోసం రాజకీయ నాయకులను అడ్డం పెట్టుకుని, రైతులను ఇబ్బంది పెడుతున్నారని ఆరోపణలు బహిరంగంగా వ్యక్తం అవుతున్నాయి. దీనిపై జిల్లా స్థాయి డివిజనల్ స్థాయి అధికారులు పర్యవేక్షించి, మండల రైతులకు న్యాయం చేయాలని కోరుతున్నారు. మండల రెవెన్యూ కార్యాలయంలో జరుగుతున్న అవినీతి పట్ల, అక్రమాల పట్ల దృష్టి చారించాల్సిన అవసరం ఉందని మండలంలోని పలువురు రైతులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.

## శారద హాస్పిటల్ ఆధ్వర్యంలో ఉచిత మెగా వైద్య శిబిరం



**గొలుగొండ, పతాకం న్యూస్:** దివంగత సీపీఐ నేత,కామ్రేడ్ మేకా సూరిబాబు 38వ వర్ధంతి సందర్భంగా ఆయన మనవడు,నర్సీపట్నం శారద హాస్పిటల్ డైరెక్టర్ డాక్టర్ డి.అజయ్ స్రవంత్ ఆధ్వర్యంలో బుధవారం గొలుగొండ మండలం పాత కృష్ణదేవిపేటలో ఉచిత మెగా వైద్య శిబిరం విజయవంతంగా నిర్వహించారు.జనరల్ మరియు లేప్రోస్కోపిక్ సర్జన్ డాక్టర్ అజయ్ స్రవంత్,జనరల్ ఫిజిషియన్ డాక్టర్ మణిదీప్,డాక్టర్ మహమ్మద్ మజీద్‌లతో కలిసి సుమారు 250 మందికి బిపి,షుగర్,ఈసీజీ పరీక్షలు,గ్యాస్ట్రిక్ సమస్యలు,కడుపు నొప్పులు,కిడ్నీ-పిత్తాశయ రాళ్లు,పేగు సంబంధిత వ్యాధులు, హెర్నియా,హైడ్రోసీల్,మూత్రకోశ వ్యాధులు తదితర జనరల్ పరీక్షలు నిర్వహించి,ఉచితంగా మందులు పంపిణీ చేశారు.అలాగే విశాఖపట్నం సియాన్ కేన్సర్ క్లినిక్ బృందం 43 మంది మహిళలకు రొమ్ము కేన్సర్,నోటి కేన్సర్ స్క్రీనింగ్ పరీక్షలు ఉచితంగా చేయడం జరిగింది. గ్రామ సర్పంచ్ పందిరి సత్యనారాయణ,ఉప సర్పంచ్ దుంపలపూడి సహదేవుడు మాట్లాడుతూ దివంగత సీపీఐ నేత,కామ్రేడ్ మేకా సూరిబాబు సేవలను మనవడు డాక్టర్.అజయ్ స్రవంత్ వారసత్వంగాకొనసాగింపుగా గ్రామంలో ఇంత పెద్ద ఎత్తున మెగా ఉచిత వైద్య శిబిరం నిర్వహించడం గొప్ప విషయమని డాక్టర్ అజయ్ స్రవంత్‌ను హృదయపూర్వకంగా అభినందించారు.కామ్రేడ్ మేకా సూరిబాబు కుమార్తె,ఐద్వా జిల్లా ఉపాధ్యక్షురాలు ఎల్.గౌరీ మాట్లాడుతూ తమ తండ్రి జీవితకాలంలో గ్రామంలో హోమియోపతి వైద్యులను పిలిపించి,పేదలకు ఉచిత వైద్య సేవలు అందించేవారని,ఆ ఆశయాలను మనవడు డాక్టర్. అజయ్ స్రవంత్ నేడు దానిని కొనసాగిస్తున్నందుకు ఎంతో ఆనందంగా ఉందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో సియాన్ కేన్సర్ క్లినిక్ టెక్నీషియన్ వీరయ్య,నర్సింగ్ స్టాఫ్ డాఫినీ,సంజుక్త,మార్కెటింగ్ నాగరాజు,ఆర్ఎంపి వైద్యులు పందిరి వెంకటరమణ,బొబ్బాది లక్ష్మణ్,రమణ,స్కూల్ కమిటీ చైర్మన్ అనిశెట్టి గోపి,స్థానిక నాయకులు ఈర్నే నాగేశ్వరరావు, రాజు,రేలంగి కిరణ్,సూరిబాబు కుటుంబ సభ్యులు డి.శారద,మేకా మాధవరావు,ఆర్.చందన,మేకా స్వరూప్,పవన్,నిహార్,శారద హాస్పిటల్ సిబ్బంది పాల్గొన్నారు.

## త్రివిధ దళాల్లో తీవ్రంగా సిబ్బంది కొరత



**న్యూఢిల్లీ, పతాకం న్యూస్:** దేశ త్రివిధ దళాల్లో బలగాల కొరత తీవ్రంగా ఉంది. దీన్ని భర్తీ చేసేందుకు రానున్న రోజుల్లో నియామకాలను పెంచే యోచనలో కేంద్ర ప్రభుత్వం ఉంది. అయితే ఈ కొరతను అగ్నివీర్‌లతో భర్తీ చేయాలని ప్రభుత్వం భావిస్తుంది. ప్రస్తుతం ప్రతి ఏడాది 45 వేల నుంచి 50 వేల మందిని నియమించుకుంటుండగా.. ఈ సంఖ్యను లక్షకు పెంచే ఆలోచనలో ఉన్నట్లు జాతీయ మీడియా కథనాలు వెల్లడించాయి.కరోనా సమయంలో 2020, 2021లో రెండేళ్లపాటు సైన్యంలో నియామకాలు నిలిచిపోయాయి. అదే సమయంలో ఏడాదికి 60వేల నుంచి 65 వేల మంది సైనికులు పదవీవిరమణ చేశారు. ఆ తర్వాత నాలుగేళ్ల సమయానికి అంటే 2022లో అగ్నిపథ్ పథకం ప్రారంభమైంది. భారీ స్థాయిలో నియామకాలు చేపట్టేందుకు చర్యలు చేపట్టిన ప్రభుత్వం.. ఆ ఏడాది త్రివిధ దళాల్లో దాదాపు 46వేల ఖాళీలను భర్తీ చేసేందుకు ప్రయత్నాలు చేసింది. కేంద్ర ప్రభుత్వం గతంలో వెల్లడించిన వివరాలను పరిశీలిస్తే 2023లోనే త్రివిద దళాల్లో 1.55లక్షల పోస్టులు ఖాళీగా ఉన్నాయి. సైన్యంలో ఏటా పదవీ విరమణలకు, నియామకాలకు మధ్య వ్యత్యాసం ఉండటంతో భారీ స్థాయిలో ఖాళీలు ఏర్పడుతున్నాయి. ఇటీవల ఏడాదికి దాదాపు 20 నుంచి 25 వేల ఖాళీలు ఉంటుండడంతో ప్రస్తుతానికి 1.8లక్ష ఖాళీలు ఏర్పడినట్లు అంచనా. అగ్నిపథ్ పథకం ప్రారంభమైనప్పటి నుంచి ఇప్పటివరకు 1.75లక్షల మంది అగ్నివీరులను నియమించుకున్నట్లు తెలిసింది. అయితే, అగ్నివీరుల నాలుగేళ్ల వ్యవధి వచ్చే ఏడాదితో పూర్తి కానుంది. వీరిలో అనేక మందితోపాటు రెగ్యులర్ సైనికులు కూడా పదవీవిరమణ చేయాల్సి రానుండడంతో రానున్న రోజుల్లో ఖాళీలు భారీగా పెరుగుతాయి. వీటిని భర్తీ చేసేందుకు ఏడాదికి లక్ష మంది అగ్నివీరులను నియమించుకోవాలని ప్రభుత్వం యోచిస్తుందని మీడియా నివేదికలు తెలుపుతున్నాయి.

## షేక్ హసీనాను అప్పగించాలన్న బంగ్లాదేశ్ అభ్యర్థనపై భారత్ స్పందన



**న్యూఢిల్లీ, పతాకం న్యూస్:** బంగ్లాదేశ్ మాజీ ప్రధాని షేక్ హసీనాను తమకు అప్పగించాలంటూ ఆ దేశం నుంచి వచ్చిన అభ్యర్థనపై భారత ప్రభుత్వం స్పందించింది. ఈ అభ్యర్థన తమకు అందిందని, ప్రస్తుతం దాన్ని పరిశీలిస్తున్నామని వెల్లడించింది. న్యాయ, అంతర్గత చట్టపరమైన ప్రక్రియల్లో భాగంగా ఈ పరిశీలన జరుగుతుందని స్పష్టం చేసింది. విదేశాంగ శాఖ అధికార ప్రతినిధి రణధీర్ జైస్వాల్ వారపు మీడియా సమావేశంలో మాట్లాడుతూ ఈ విషయం తెలిపారు. "అవును, మాకు అభ్యర్థన అందింది. దానిని మా న్యాయ, చట్టపరమైన ప్రక్రియల ప్రకారం పరిశీలిస్తున్నాం. బంగ్లాదేశ్‌లో శాంతి, ప్రజాస్వామ్యం, స్థిరత్వం నెలకొనాలని భారత్ కోరుకుంటోంది. ఆ దేశ ప్రజల ప్రయోజనాలకు మేం కట్టుబడి ఉన్నాం" అని ఆయన పేర్కొన్నారు. 2024 జులైలో జరిగిన నిరసనలకు సంబంధించి మానవతా వ్యతిరేక నేరాలకు పాల్పడ్డారన్న ఆరోపణలపై బంగ్లాదేశ్‌లోని అంతర్జాతీయ నేరాల ట్రైబ్యునల్ షేక్ హసీనాకు మరణశిక్ష విధించిన విషయం తెలిసిందే. ఈ తీర్పు తర్వాత ఆమెను అప్పగించాలంటూ బంగ్లాదేశ్ ప్రభుత్వం భారత్‌ను కోరింది. ఇదే కేసులో హసీనా మాజీ సహాయకుడు, మాజీ హోం మంత్రి అసదుజ్జమాన్ ఖాన్ కమల్‌కు కూడా మరణశిక్ష పడగా, అప్రూవర్‌గా మారిన మాజీ ఐజీపీ చౌదరి అబ్దుల్లా అల్–మామున్‌కు ఐదేళ్ల జైలు శిక్ష విధించారు.

ఈ తీర్పుపై షేక్ హసీనా తీవ్రంగా స్పందించారు. ప్రజాస్వామ్యబద్ధంగా ఎన్నిక కాని మధ్యంతర ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఈ ట్రైబ్యునల్ కీలుబొమ్మలా పనిచేస్తోందని, ఇది కక్ష సాధింపు చర్య అని ఆరోపించారు. "మధ్యంతర ప్రభుత్వంలోని తీవ్రవాద శక్తులు నన్ను, నా అవామీ లీగ్ పార్టీని రాజకీయంగా అంతం చేసేందుకు ఈ కుట్ర పన్నాయి. మహ్మద్ యూనస్ అస్తవ్యస్త పాలన నుంచి ప్రజల దృష్టిని మళ్లించేందుకే ఈ కపట నాటకానికి తెరతీశారు" అని ఆమె ఒక ప్రకటనలో దుయ్యబట్టారు.

## సైబర్ నేరాల నివారణపై అవగాహన పెంచాలి



**నంద్యాల, పతాకం న్యూస్:** జిల్లాలో రోడ్డు ప్రమాదాలు, సైబర్ నేరాల నివారణపై విస్తృతంగా అవగాహన కల్పించాలని ఎస్పీ సునీల్ షెరాన్ అధికారులను సూచించారు. నగరంలోని జిల్లా పోలీసు కార్యాలయంలో నేర సమీక్షా సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ అసాంఘిక కార్యకలపాలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. పోలీసులు కూడా ప్రాపర్టీ కేసుల్లో రీకవరీ శాతం పెంచాలన్నారు. జిల్లాలో నేర నియంత్రణకు తీసుకోవాల్సిన శాంతి భద్రతల పట్ల ప్రాధాన్యత క్రమంలో వివరించారు. ప్రస్తుతం కేసుల్లో నిందితుల అరెస్టు, కేసు దర్యాప్తు విషయాలు వాటి పురోగతిపై ఆరా తీశారు. ఆధునిక పద్ధతులను ఉపయోగించి నేరగాళ్లను ఎలా పట్టుకోవాలో సూచనలు ఇచ్చారు. మర్డర్, సైబర్, మిస్సింగ్, ఎస్సీ ఎస్టీ కేసుల వివరాలు అడిగి తెలుసుకున్నారు. మహిళలు, పిల్లలపై అఘాయిత్యాలు జరగకుండా ప్రత్యేక చర్యలు తీసుకోవాలన్నారు. నేర చరిత్ర, రౌడీ షీటర్లు, అనుమాతులను ఎప్పటికప్పుడు వారి కదలికలపై నిఘా ఉంచాలన్నారు. పీజీఆర్ఎస్‌కు వచ్చే కేసుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

# రాజధాని రైతుల సమస్యలు పరిష్కరించాలి



**అమరావతి, పతాకం న్యూస్:** రాజధాని నిర్మాణానికి తాము ఇచ్చిన భూములను కార్పొరేట్ సంస్థలకు కట్టబెడుతూ తమను పట్టించుకోవడం లేదని అమరావతి రైతులు ఆందోళనలో ఉన్నారు. ఈ నిర్లక్ష్యంపై ఎవరైనా ప్రస్తావిస్తే వారిపై అసత్య ప్రచారం చేస్తున్నారని వాపోతున్నారు. రెండు శాతం మంది రైతులు వారికి అనువైన ప్రాంతంలో రిటర్నబుల్ ప్లాట్లు దక్కలేదన్న భావనతో వ్యతిరేకంగా మాట్లాడుతున్నారని, 98 శాతం మందికి ఎటువంటి సమస్యలూ లేవని సిఆర్‌డిఎ అధికారులు మంత్రులకు, ఉన్నతాధికారులకు తప్పుడు సమాచారం ఇచ్చి ప్రభుత్వాన్ని తప్పుదోవపట్టిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇదే పల్లవిని ఎత్తుకొని కేంద్ర మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్, రాష్ట్ర మున్సిపల్ శాఖ మంత్రి పి.నారాయణ కేవలం రెండు శాతం మందికే సమస్యలు ఉన్నాయని, మిగతా వారంతా సంతోషంగా ఉన్నారని ప్రకటించడం పట్ల అభ్యంతరం వ్యక్తం చేస్తున్నారు. టిడిపి కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత నెలకు ఒక్కసారి కూడా రైతులతో మంత్రులు, నాయకులు చర్చించిన దాఖలాలు లేవు. ఇటీవల గుంటూరులో రాజధాని రైతులు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తూ బహిరంగంగా మీడియా ముందుకు వచ్చి సిఆర్‌డిఎ అధికారుల వైఖరిని తూర్పారబట్టారు. దీంతో, ప్రభుత్వంలో కొంత కదలిక వచ్చింది. కానీ, రెండు శాతం మంది రైతులే అసంతృప్తితో ఉన్నారని మంత్రులు, సిఆర్‌డిఎ అధికారులు చెప్పడంపై భూ సమీకరణలో భూములు ఇచ్చిన మెజార్టీ రైతులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. రాజధాని అమరావతి విషయమై భవిష్యత్తులో ఎటువంటి మార్పులకూ అవకాశం లేకుండా పార్లమెంటులో చట్టబద్ధత, సుప్రీంకోర్టులో పెండింగ్‌లో ఉన్న మూడు రాజధానుల కేసు, జోన్ల కేటాయింపులో ఆర్–5 జోన్ కేసు ఉపసంహరణపై ప్రభుత్వం పట్టించుకోవడం లేదు. ఆర్–5 జోన్ పరిధిలో 29 రాజధాని గ్రామాల్లో స్థానికులకు మాత్రమే ఇళ్ల స్థలాలు ఇచ్చి, ఇళ్లు ప్రభుత్వం నిర్మించి ఇవ్వాలని అమరావతి వాసులు కోరుతున్నారు. సమీకరణకు ఇవ్వని భూముల్లో కొందరి రైతులకు రిటర్నబుల్ ప్లాట్ల కేటాయింపు వివాదస్పదమైంది. ఈ సమస్యను సిఆర్‌డిఎ అధికారులు పరిష్కరించడం లేదు. రిటర్నబుల్ ప్లాట్ల కేటాయింపులో లోపాలను సరిచేయాలని ఏళ్ల తరబడి తిరుగుతున్నా పట్టించుకోవడం లేదని రైతులు చెబుతున్నారు. అభివృద్ధి చేసిన ప్లాట్లను మూడేళ్లలో అప్పగిస్తామని సిఆర్‌డిఎ చట్టంలో పేర్కొన్నా పదేళ్లు దాటినా అమలు కాలేదు. టిడిపి కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడాదిన్నర దాటినా అభివృద్ధి చేసిన ప్లాట్ల అప్పగింతలో జాప్యం జరుగుతోందని రైతులు చెబుతున్నారు. దాదాపు వెయ్యి మంది రైతులకు సాంకేతిక కారణాలతో ఆగిపోయిన వార్షిక కౌలు బకాయిలను ఎప్పుడు చెల్లిస్తారని ప్రశ్నిస్తున్నారు. గ్రామ కంఠాల సమస్య పరిష్కారంలో తీవ్ర జాప్యం చేస్తున్నారని రైతులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. రాజధానిలోని బోరుపాలెం ప్రాంతంలో సమీకరణలో భూములు తీసుకునేటప్పుడు జరీబు భూములు అని చెప్పి కౌలు చెల్లింపులో మెట్ట భూములుగా నమోదు చేయడంపై ఆ గ్రామ రైతులు అభ్యంతరం చెబుతున్నారు. తమకు రిటర్నబుల్ ప్లాట్లలో కూడా అన్యాయం జరిగిందంటున్నారు. రాజధానిలో ఇల్లులేని పేదలకు నిర్మించిన టిడ్కో ఇళ్లకు బ్యాంకు రుణాల బకాయిలు తడిసి మోపెడయ్యాయి. బ్యాంకు రుణాన్ని ప్రభుత్వమే చెల్లించి తమను విముక్తులను చేయాలని పేదలు కోరుతున్నారు. రాజధాని ప్రాంతంలోని తుళ్లూరు, మంగళగిరి, తాడేపల్లి మండలాల్లో స్థానిక సంస్థల ఎన్నికలు జరగక 15వ ఆర్థిక సంఘం నిధులు రావడం లేదు. ఎన్నికల నిర్వహణపై ఇంతవరకు టిడిపి కూటమి ప్రభుత్వం ఎటువంటి నిర్ణయమూ తీసుకోలేదు. రాజధాని అమరావతికి ఇప్పటి వరకు శాశ్వత ప్రాతిపదికన పిన్‌కోడ్, ఎస్‌టిడి కోడ్, ఐఎస్‌డి లేవు. కార్పొరేట్ సంస్థలకు కేటాయించిన భూముల్లో ఆయా సంస్థల ఏర్పాటుపై అధికారులు పట్టిపట్టనట్టు వ్యవహరిస్తుండడంతో భూములు బీడుగా మారడం తప్ప, ప్రయోజనం ఏమిటని రైతులు ప్రశ్నిస్తున్నారు. తమ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడును ఆరు నెలల క్రితం కలిసి విన్నవించామని, ఇవి నేటికీ పరిష్కారం కాలేదని, మరోసారి ఆయనను కలిసేందుకు అపాయింట్‌మెంట్ దొరకడం లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

# సోషలిజంతోనే సమసమాజ నిర్మాణం: రాఘవులు




**అనంతపురం, పతాకం న్యూస్:** తారతమ్యాల్లేని సమసమాజ నిర్మాణం సోషలిజంతోనే సాధ్యమని సిపిఎం పొలిట్‌బ్యూరో సభ్యులు బివి.రాఘవులు పేర్కొన్నారు. 'సోషలిజం ఔన్నత్యం –సామ్రాజ్యవాద ప్రమాదం' అనే అంశంపై సిపిఎం నగర కమిటీ ఆధ్వర్యంలో అనంతపురంలోని లలిత కళాపరిషత్ హాలులో సదస్సు జరిగింది. దీనికి ముందు నగరంలోని ఆర్ట్స్ కళాశాల మైదానం నుంచి టవర్ క్లాక్ మీదుగా సప్తగిరి సర్కిల్ వరకు రెడ్‌షర్టు వలంటీర్ల ప్రదర్శన నిర్వహించారు. సిపిఎం నాయకులు, కార్యకర్తలు, అభిమానులు వందలాది మంది ఎర్ర రంగు దుస్తులతో మార్చుఫాస్టు చేశారు. జిందాబాద్ సిపిఎం అంటూ సాగిన ఈ ప్రదర్శన అందరినీ ఆకర్షించింది. అనంతరం సిపిఎం నగర కార్యదర్శి వి.రామిరెడ్డి అధ్యక్షతన జరిగిన సదస్సులో బివి.రాఘవులు ప్రసంగించారు.

1917లో రష్యాలో జార్ చక్రవర్తిని పదవీచ్యుతిని చేసి కార్మికులు, కర్షకులు రాజ్యాధికారం చేపట్టారని, అప్పటి నుంచి 50 ఏళ్లపాటు రష్యాలో సోషలిస్టు ప్రభుత్వం ప్రజలకు విద్య, వైద్యం, ఉపాధి, ఇలా అన్ని రంగాల్లో సమానత్వం సాధించిందని గుర్తు చేశారు. ప్రపంచం మొత్తం సోషలిజం వైపు చూస్తున్న తరుణంలో పెట్టుబడిదారీ వ్యవస్థ కుట్రలు పన్ని ఆ ప్రభుత్వాన్ని కూల్చివేసిందని వివరించారు. ప్రస్తుతం చైనా, క్యూబా తదితర దేశాలు పెట్టుబడిదారీ వ్యవస్థకు ప్రత్యామ్నాయంగా నిలుస్తున్నాయన్నారు. సోషలిజంలో దేశాభివృద్ధి ఏ రకంగా ఉంటుందన్నది గతంలో రష్యా చాటిందని, ఇప్పుడు చైనా దీన్ని చాటుతోందని పేర్కొన్నారు. పెట్టుబడిదారీ వ్యవస్థ ఎప్పుడూ ధనిక, పేదల మధ్య తారతమ్యాలను పెంచుతుందని వివరించారు. అగ్రగామి దేశంగా ఉన్న అమెరికాలోనూ ఈ తారతమ్యాలు స్పష్టంగా కనిపిస్తున్నాయన్నారు. తినడానికి తిండి, గూడులేని వారు అక్కడా ఇప్పటికీ పది శాతం మందిపైగా ఉన్నారని తెలిపారు. ఈ సమస్యలను పరిష్కరించి ప్రత్యామ్నాయం చూపుతానని ముందుకొచ్చినందుకే ఆ దేశంలోని న్యూయార్క్ నగర మేయర్‌గా సోషలిస్టు మమ్దానీని ప్రజలు ఎన్నుకున్నారని, ఆయనను గెలవనీయకూడదని కార్పొరేట్లు, పెట్టుబడుదారులు చేసిన ప్రయత్నాలు ఫలించలేదని వివరించారు. మనదేశంలోనూ అసమానతలు, దోపిడీలేని సోషలిస్టు నిర్మాణం జరగాలని అనేక ఏళ్లుగా ఆకాంక్షిస్తున్నామన్నారు. దీనిని నిజం చేసుకోవాలంటే పేదలంతా ఐక్యమై పోరాడాల్సిన అవసరముందని పిలుపునిచ్చారు. నిరుద్యోగ సమస్యల పరిష్కారం కావాలన్నా, నాణ్యమైన విద్య, ఉపాధి అవకాశాలు కలగాలన్నా సోషలిజం ఒక్కటే మార్గమని వివరించారుసిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు వి.రాంభూపాల్ మాట్లాడుతూ దేశంలో ప్రజాసమస్యలను పాలకులు పట్టించుకునే పరిస్థితుల్లో లేరన్నారు. కార్పొరేట్ కంపెనీలకు ప్రజాసంపదను దోచిపెట్టే పనిలో నిమగమయ్యారని వివరించారు. ప్రధాన మంత్రికి అత్యంత సన్నిహితమిత్రుడైన గౌతమ్ అదాని 2014కు ముందు వరకు దేశంలో వంద మంది సంపన్నుల జాబితాలో కూడా లేరని గుర్తు చేశారు. బిజెపి అధికారంలోకి వచ్చిన ఈ 11 సంవత్సరాల్లో ఆయన ప్రపంచంలోనే అత్యంత పదిమంది సంపన్నుల జాబితాలో చేరిపోయారని తెలిపారు. విమానాశ్రయాలు, ఓడరేవులతోపాటు, గనులు ఇలా పెద్ద ఎత్తున ప్రజా సంపదను అదానికి దోచిపెట్టారని వివరించారు. మరోవైపు తినడానికి తిండిలేని, గూడులేని సామాన్యులు తీవ్రమైన ఇబ్బందులు పడుతున్నారన్నారు. రాష్ట్రంలోనూ పెద్ద ఎత్తున భూ దోపిడీ జరుగుతోందని విమర్శించారు. వెనుకబడిన ఉత్తరాంధ్ర, రాయలసీమ జిల్లాల్లో పది లక్షల ఎకరాల భూమిని కార్పొరేట్ కంపెనీలకు దోచిపెట్టేందుకు ఈ ప్రభుత్వం సిద్ధమైందని తెలిపారు.

# ఆన్‌లైన్ కంటెంట్‌పై బాధ్యత ఉండాల్సిందే: సుప్రీంకోర్టు

**న్యూఢిల్లీ, పతాకం న్యూస్:** సామాజిక మాధ్యమాల్లో అప్‌లోడ్ చేసే కంటెంట్‌కు ఎవరో ఒకరు తప్పనిసరిగా బాధ్యత వహించాలని సుప్రీంకోర్టు స్పష్టం చేసింది. సొంతంగా ఛానల్ ప్రారంభించినంత మాత్రాన ఎవరికీ జవాబుదారీగా ఉండననుకోవడం సరికాదని ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్ నేతృత్వంలోని ధర్మాసనం అభిప్రాయపడింది. ప్రముఖ యూట్యూబర్ రణ్‌వీర్ అలహాబాదియాకు సంబంధించిన ఓ వివాదంపై గురువారం విచారణ సందర్భంగా ఈ కీలక వ్యాఖ్యలు చేసింది.ఓ హాస్య కార్యక్రమంలో పాల్గొన్న వ్యక్తిని తల్లిదండ్రులు, శృంగారంపై అభ్యంతరకర ప్రశ్నలు అడిగిన ఘటనలో రణ్‌వీర్ వివాదాస్పదుడయ్యారు. ఈ కేసు విచారణకు రాగా, ధర్మాసనం పలు కీలక ప్రశ్నలు సంధించింది. "అసభ్యకరమైన కంటెంట్ అప్‌లోడ్ చేస్తే అది వైరల్ అవుతుంది, లక్షల మంది చూస్తారు. దీన్ని ఎలా నియంత్రిస్తారు? దేశ వ్యతిరేక కంటెంట్ పెట్టినప్పుడు దానికి సదరు క్రియేటర్ బాధ్యత వహిస్తారా?" అని కేంద్రాన్ని ప్రశ్నించింది. కేంద్రం తరపున సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా వాదనలు వినిపిస్తూ, ఇది కేవలం అశ్లీలతకు సంబంధించిన అంశం కాదని, యూజర్లు సృష్టించే కంటెంట్‌లోని లోపాలను ఇది ఎత్తిచూపుతోందని అన్నారు. భావ వ్యక్తీకరణ స్వేచ్ఛను వక్రీకరించకూడదని ఆయన పేర్కొన్నారు.వాదనలు విన్న ధర్మాసనం, ఆన్‌లైన్ కంటెంట్‌ను పర్యవేక్షించే వ్యవస్థ ఉన్నప్పటికీ ఇలాంటివి ఎందుకు జరుగుతున్నాయని కేంద్రాన్ని నిలదీసింది. సోషల్



మీడియాలో వినియోగదారులు సృష్టించే కంటెంట్‌ను నియంత్రించేందుకు సరైన నిబంధనలు రూపొందించాలని ఆదేశించింది. ఇందుకు కేంద్రానికి నాలుగు వారాల సమయం ఇచ్చింది.

# రోజంతా అలసటగా అనిపిస్తుందా?

## అయితే మీలో 'ఆ సమస్య' ఉండొచ్చంటున్న నిపుణులు!

మన శరీరంలో రక్తం కీలక పాత్ర పోషిస్తుంది. రక్తంలో ఏ చిన్న సమస్య వచ్చినా కూడా అది పెను ప్రమాదంగా మారే అవకాశం ఉంది. శరీరంలో తగినంత రక్తం లేకపోతే దానిని ఎనీమియా అంటారు. మన దేశంలో ఎనీమియా తరచూ చూస్తుంటాం. దీనికి వయసు, జాతి, లింగభేదం అంటూ ఎలాంటి తేడా లేదు. కాకపోతే ఐదేళ్లలోపు పిల్లల్లో, ముఖ్యంగా రెండేళ్లలోపు శిశువుల్లో, రజస్వల ఆరంభమైన అమ్మాయిల్లో, మహిళల్లో, వృద్ధుల్లో ఎక్కువగా ఉంటుందంటున్నారు నిపుణులు. కొందరిని పెద్దగా ఇబ్బంది పెట్టకపోవచ్చు గానీ కొందరికి తీవ్రంగా పరిణమించొచ్చని చెబుతున్నారు. ఈ క్రమంలో రక్తహీనతకు కారణాలు, లక్షణాలు గురించి ఇప్పుడు తెలుసుకుందాం!



రక్తంలో ఎర్ర రక్తకణాలు ఉండాల్సిన దాని కన్నా తక్కువగా ఉండటం వల్ల ఎనీమియా తలెత్తుతుందంటున్నారు నిపుణులు. మన శరీరంలో ఆక్సిజన్, కార్బన్ డయాక్సైడ్ వాయువుల మార్పిడిలో హిమోగ్లోబిన్ అనే ప్రొటీన్ కీలక పాత్ర పోషిస్తుందని చెబుతున్నారు. ఇది ఊపిరితిత్తుల నుంచి ఆక్సిజన్‌ను సంగ్రహించి, రక్తం ద్వారా అవయవాలకు చేరవేస్తుందని అంటున్నారు. ఈ క్రమంలో ఊపిరితిత్తులను ఆరోగ్యంగా ఉంచుతూ, వివిధ భాగాలకు ఎర్ర రక్తకణాలు మోసుకెళ్లుతాయని పేర్కొంటున్నారు. వీటి సంఖ్య తగ్గితే శరీరానికి ఆక్సిజన్‌తో కూడిన రక్తం తగినంత అందదని వివరిస్తున్నారు. ఇది అలసట, బలహీనతకు దారితీస్తుందని హెచ్చరిస్తున్నారు. ఐరన్ లోపంతో తలెత్తే ఎనీమియా మూలంగా పిల్లల్లో విషయగ్రహణ, తెలివి తేటలు, ఎదుగుదల కుంటుపడతాయంటున్నారు నిపుణులు. పెద్దవారిలో పని సామర్థ్యం తగ్గుతుందని చెబుతున్నారు. శైశవంలో, బాల్యంలో ఎనీమియా ప్రభావాలు చాలా అధికంగా ఉంటాయంటున్నారు. గర్భిణుల్లోనైతే గర్భం నిలవకపోవటం, ముందే కాన్పవ్వటం, తక్కువ బరువు బిడ్డలు పుట్టటం వంటి సమస్యలూ ఎదురవుతాయని పేర్కొంటున్నారు. సాధారణంగా ఎనీమియా లక్షణాలు క్రమంగా ముదురుతూ వస్తుంటాయి. సమస్య తీవ్రతను బట్టి ఇవి రకరకాలుగా బయటపడుతుంటాయని నిపుణులు చెబుతున్నారు. నీరసం, నిస్సత్తువ, చర్మం పాలిపోవటం, నాలుక తెల్లగా అవటం, కనురెప్ప లోపలి భాగం తెల్లగా అవటం, నోట్లో పుండ్లు, నాలుక మంట, పెదాల చివర్లు పగలటం, పెదాలు ఉబ్బటం, జుట్టు రాలటం, వెంట్రుకలు కళ తప్పటం, ఏకాగ్రత లోపించటం, చిరాకు, కోపం లాంటి లక్షణాలు కనిపిస్తాయని అధ్యయనం పేర్కొంది. ఎక్కువగా దాహం వేయటం, చెమటలు పట్టటం, బలహీనత, తల తేలిపోవటం, నాడి వేగంగా కొట్టుకోవటం, శ్వాస వేగంగా తీసుకోవటం.

వ్యాయామం చేస్తున్నప్పుడు పిక్కలు పట్టేయటం, ఆయాసం, మెదడు దెబ్బతినటం, గుండె లయ తప్పటం, గుండె కొట్టుకునేటప్పుడు గొణిగినట్టు చప్పుడు వినిపించటం, గుండె పెద్దగా అవ్వటం, గుండె వైఫల్యం, విచారం, శక్తి సన్నగిల్లటం, తరచూ మూడ్ మారటం. బడికి వెళ్లే వయసు పిల్లలు, మహిళలు, వృద్ధుల్లో తలెత్తే ఎనీమియాకు ప్రధాన కారణం ఇదే. ఆరోగ్యకరమైన రక్తం ఉత్పత్తి కావటానికి హార్మోన్లు, ముఖ్యంగా ఎర్ర కణాల ఉత్పత్తిని పెంచే ఎరిత్రోపాయిటిన్ సమతులంగా ఉండాలని చెబుతున్నారు. అలాగే ఐరన్, విటమిన్ బి12, ఫోలేట్, విటమిన్ సి, కొన్ని ఖనిజాలు, ప్రొటీన్ కూడా అవసరమంటున్నారు. ఇవి తినే ఆహారం నుంచే లభిస్తాయని, అందువల్ల ఇలాంటి పోషకాలతో కూడిన సమతులాహారం తినటం ముఖ్యమని పేర్కొంటున్నారు. ప్రపంచవ్యాప్తంగా 6%-%59 నెలల వయస్సు గల పిల్లలలో 40%, గర్భిణీలలో 37%, 15%-%49 సంవత్సరాల వయస్సు గల మహిళలలో 30% మంది రక్తహీనతతో బాధపడుతున్నారని అధ్యయనం పేర్కొంది. ఎర్ర రక్తకణాలు సగటున 120 రోజుల వరకు జీవిస్తాయని, ఆ తర్వాత చనిపోతాయని నిపుణులు చెబుతున్నారు. కానీ, కొన్నిసార్లు శరీరం వీటిని పరిపక్వం కాకముందే, జీవనకాలానికి ముందే నిర్మూలించొచ్చని అంటున్నారు. ఇందుకు ల్యూపస్ వంటి ఆటోఇమ్యూన్ జబ్బులు, హెపటైటిస్, మలేరియా వంటి ఇన్‌ఫెక్షన్లు, ప్లీహం పెద్దగా అవ్వటం, కొన్నిరకాల మందుల వంటివి కారణం కావొచ్చని తెలియజేస్తున్నారు.

కొందరికి సికిల్‌సెల్, థలసీమియా వంటి జబ్బులతోనూ ఎర్ర కణాలు త్వరగా క్షీణించొచ్చని వెల్లడిస్తున్నారు. గాయాలు, శస్త్రచికిత్సలు, తరచూ ముక్కు నుంచి రక్తం రావటం, అల్సర్లు, పెద్దపేగులో పిలకలు, రుతుస్రావం ఎక్కువగా అవటం, కాన్పు, కొన్ని రకాల క్యాన్సర్లలో రక్తస్రావం అవుతుంటుందని నిపుణులు చెబుతున్నారు. దీంతో ఎర్ర కణాల సంఖ్యా తగ్గుతుందని, ఫలితంగా ఐరన్ మోతాదులూ పడిపోతాయని అంటున్నారు. తగినంత ఐరన్ లేకపోతే ఎర్ర కణాల ఉత్పత్తి తగ్గుతుందని, చివరికి రక్తహీనతకు దారితీస్తుందని వివరిస్తున్నారు. పిల్లల్లోనే కాదు, పెద్దవారిలోనూ పేగుల్లో నులి పురుగులు ఉంటాయని, ఇవి రక్తాన్ని పీల్చుకొని జీవిస్తాయంటున్నారు నిపుణులు. ఫలితంగా రక్తం తగ్గిపోయి, ఎనీమియాకు దారితీస్తుందని తెలియజేస్తున్నారు. గాలిలో కలిసే పురుగు మందులు, రసాయనాల వంటి విషతుల్యాలు కొన్నిసార్లు ఎనీమియాకు కారణమవుతాయంటున్నారు నిపుణులు. కొన్ని పదార్థాలు, చలి వాతావరణాలు కూడా ఎనీమియాకు దారితీయొచ్చని, కాబట్టి ఇలాంటి ప్రేరకాలకు దూరంగా ఉండాలని సూచిస్తున్నారు.

# చలికాలంలో జుట్టు పొడిబారకుండ ఉండాలంటే..



శీతాకాలం.. చలిగాలులు కారణంగా జుట్టు పొడిబారుతుంటుంది. దీని కారణంగా జుట్టు నిర్జీవంగా మారడం, చిట్లిపోవడం వంటి సమస్యలు ఎదురవుతాయి. ఈ సీజన్‌లో కొన్ని జాగ్రత్తలు తీసుకుంటే.. జుట్టు పొడిబారకుండా జాగ్రత్తపడవచ్చు. శీతాకాలం ఉష్ణోగ్రతలు పడిపోవడం చలిగాలుల కారణంగా జుట్టు పొడిబారడం, నిర్జీవంగా మారడం, జుట్టు చిట్లిపోవడం వంటి సమస్యలు ఎదురవుతాయి. ఇక పొడి జుట్టు ఉన్న వారి బాధైతే.. ప్రత్యేకంగా చెప్పనవసరం లేదు. ఈ సీజన్‌లో హెయిర్ కేర్ పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించడం చాలా ముఖ్యం. ఈ సీజన్‌లో జుట్టు పొడిబారకుండా.. ఎలాంటి కేర్ తీసుకోవాలో ఈ స్టోరీలో చూద్దాం. శీతాకాలంలో చాలామంది నీళ్లు ఎక్కువగా తాగరు. మీరూ ఇలా చేస్తుంటే.. పెద్ద తప్పు చేస్తునట్ల. ఈ కాలంలో తగినంత నీరు తాగడం చాలా ముఖ్యం. శరీరం హైడ్రేట్‌గా ఉండాటనికి, కణాలు, కణజాలాలలో ఆక్సిజన్ ప్రవాహాన్ని ప్రోత్సహించడానికి, జుట్టు హెల్తీగా ఉండాటనికి, హెయిర్ గ్రోత్‌ను ప్రోత్సహించడానికి సరిపడా నీళ్లు చాలా అవసరం. ఈ సీజన్‌లో జుట్టు పొడిబారకుండా రక్షించుకోవడానికి.. రోజుకు కనీసం 8 గ్లాసుల నీళ్లు తాగాలి. సీజనర్ దొరికే కూరగాయలు, పండ్లు మన రోగనిరోధక శక్తిని మెరుగుపరుస్తాయి, మన శరీరానికి అవసరమైన పోషకాలను అందిస్తాయి. ఇవి జుట్టుకు కూడా పోషణ అందించి, ఆరోగ్యంగా ఉంచుతాయి. ఈ సీజన్‌లో దొరికే పండ్లు, కూరగాయలు కచ్చితంగా తీసుకోండి. వీటిలో యాంటీఆక్సిడెంట్లు, విటమిన్లు, మినరల్స్ మెండుగా ఉంటాయి. ఇవి జుట్టును ఆరోగ్యంగా ఉంచుతాయి. వేయించిన ఆహారానికి దూరంగా ఉండండి..చలికాలంలో వేడి బజ్జీలు,



సమోసాలు ఎక్కువగా లాగించేస్తూ ఉంటారు. చలికాలం మీ జుట్టును ఆరోగ్యంగా ఉంచుకోవడానికి.. వేయించిన ఫుడ్స్‌కు దూరంగా ఉండండి. శీతాకాలం రుచికరమైన వంటకాలను ఆస్వాదించడం ఫర్వాలేదు. ఏదైనా మితంగా తీసుకుంటేనే ఆరోగ్యానికి మంచిదని గుర్తుంచుకోండి. ఏదైనా అధికంగా తీసుకోవడం వల్ల మానవ శరీరంలో ఆక్సీకరణ ఒత్తిడి పెరుగుతుంది. చర్మం, జుట్టు కణాలకు రక్తం ఆక్సిజన్ సరఫరాకు ఆటంకం కలుగుతుంది. చలికాలంలో జుట్టుకు ఎంత తరచుగా నూనె పెడితే అంత మంచిది. ఇది జుట్టులోని తేమ శాతం ఎక్కువ సమయం నిలిచి ఉండటానికి సహాయపడుతుంది. ఇది జుట్టు పొడిబారకుండా రక్షిస్తుంది.

ఈ కాలంలో వాతావరణం చల్లగా ఉండి, వేడినీటితో స్నానం, తలస్నానం చేస్తూ ఉంటారు. అయితే స్నానానికి బాగా వేడిగా ఉన్న నీళ్లను ఉపయోగించకూడదు. గోరు వెచ్చని నీటిని ఉపయోగించాలి. ఎక్కువ వేడిగా ఉన్న నీటిని ఉపయోగిస్తే చర్మం, శిరోజాల్లోని సహజనూనెల శాతం తగ్గిపోయి పొడిగా, నిర్జీవంగా మారిపోతాయి.

# హాంకాంగ్‌లో ఘోర అగ్నిప్రమాదం..
## 44 మంది సజీవ దహనం



**హాంకాంగ్:** హాంకాంగ్‌లోని తాయ్ పో ప్రాంతంలో ఉన్న వాంగ్ ఫుక్ కోర్ట్ నివాస సముదాయంలో బుధవారం ఘోర అగ్నిప్రమాదం జరిగింది. ఈ దుర్ఘటనలో కనీసం 44 మంది ప్రాణాలు కోల్పోగా, మరో 45 మంది తీవ్రంగా గాయపడ్డారు. ఈ విషయాన్ని హాంకాంగ్ పోలీసులు గురువారం మీడియా సమావేశంలో ధ్రువీకరించారు.

ఈ ఘటనకు సంబంధించి నరహత్య ఆరోపణల కింద ముగ్గురు వ్యక్తులను అరెస్ట్ చేసినట్లు హాంకాంగ్ పోలీసులు తెలిపారని చైనా వార్తా సంస్థ జిన్హువా పేర్కొంది. హాంకాంగ్ చీఫ్ ఎగ్జిక్యూటివ్ జాన్ లీ ఈ ఘటనపై తీవ్ర విచారం వ్యక్తం చేశారు. ఇంకా 279 మంది గల్లంతయ్యారని, 29 మంది ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారని, వీరిలో ఏడుగురి పరిస్థితి విషమంగా ఉందని ఆయన తెలిపారు.

మధ్యాహ్నం స్థానిక కాలమానం ప్రకారం 2:51 గంటలకు అగ్నిమాపక సిబ్బందికి సమాచారం అందింది. మంటల తీవ్రత ఎక్కువగా ఉండటంతో సాయంత్రం 6:22 గంటలకు దీనిని నెం.5 స్థాయి ప్రమాదంగా ప్రకటించారు. ఒక భవనంలో మొదలైన మంటలు ఏడు ఇతర భవనాలకు వ్యాపించాయి. సహాయక చర్యలు ఇంకా కొనసాగుతున్నాయి.

ప్రభుత్వం అన్ని వనరులను సమీకరించి సహాయక చర్యలకు పూర్తి మద్దతు ఇస్తుందని జాన్ లీ హామీ ఇచ్చారు. స్థానిక సంస్థలు, ప్రజలు స్వచ్ఛందంగా ముందుకొచ్చి బాధితులకు అవసరమైన వస్తువులను విరాళంగా అందిస్తున్నారు.

# త్వరలోనే డేటా సెంటర్ల హబ్‌గా విశాఖ
## 400 ఎకరాల్లో రిలయన్స్ డేటా సెంటర్ ఏర్పాటు



**విశాఖపట్నం, పతాకం న్యూస్:** విశాఖపట్నం మూడు నాలుగేళ్లలో డేటా సెంటర్ల హబ్‌గా మారనుంది. ప్రపంచ దిగ్గజ సంస్థలు డేటా సెంటర్ల ఏర్పాటుకు విశాఖకు వరుస కట్టాయి. రిలయన్స్ ఇండస్ట్రీస్ సంస్థ డిజిటల్ కనెక్షన్స్‌తో కలిసి జాయింట్ వెంచర్‌గా 1,000 మెగావాట్ల డేటా సెంటర్‌ను విశాఖలో 400 ఎకరాల విస్తీర్ణంలో ఏర్పాటు చేయనుంది. రూ.98 వేల కోట్లతో ఏఐ ఆధారిత డేటా సెంటర్‌ను 2030 నాటికి అందుబాటులోకి తేనుంది. నవంబరు 14, 15 తేదీల్లో విశాఖలో నిర్వహించిన భాగస్వామ్య సదస్సులో ఆ సంస్థ ప్రతినిధులు సీఎం చంద్రబాబును కలిసి ప్రతిపాదన పై చర్చించారు. డేటా సెంటర్ ఏర్పాటుకు అవసరమైన భూములు, ఇతర అంశాల గురించి తుది చర్చలు నిర్వహించారు. అనంతరం ప్రభుత్వంతో రిలయన్స్ ఒప్పందాన్ని కుదుర్చుకుంది. రూ.1.33 లక్షల కోట్ల పెట్టుబడులతో 1,000 మెగా వాట్ల ఏఐ డేటా సెంటర్ ఏర్పాటుకు గూగుల్ ఇప్పటికే ప్రభుత్వంతో ఒప్పందాన్ని కుదుర్చుకున్నా విషయం తెలిసిందే. మరో అంతర్జాతీయ దిగ్గజ సంస్థ అయిన బ్రూక్‌ఫీల్డ్ సైతం రూ.1.10 లక్షల కోట్లతో విశాఖపట్నంలో డేటా సెంటర్ ఏర్పాటుకు ప్రభుత్వంతో ఒప్పందం చేసుకుంది. సిఫీ టెక్నాలజీస్ రూ.16 వేల కోట్ల పెట్టుబడితో విశాఖలో డేటా సెంటర్ కాంప్లెక్స్ ఏర్పాటుకు భూమి పూజ నిర్వహించింది.

విశాఖలో రిలయన్స్ ఇండస్ట్రీస్ లిమిటెడ్ 400 ఎకరాల్లో డేటా సెంటర్‌ను ఏర్పాటు చేయబోతోంది. గుజరాత్‌లోని జామ్‌నగర్‌లో ఉన్న 1,000 మెగావాట్ల డేటా సెంటర్‌కు అనుబంధంగా ఇది పని చేయనుంది. మాడ్యులర్ సాంకేతికతల గ్రాఫిక్ ప్రాసెసింగ్ యూనిట్ , టెన్సర్ ప్రాసెసింగ్ యూనిట్ , ఏఐ ప్రాసెసర్ల ద్వారా డేటా నిల్వ చేసేలా అత్యాధునిక సాంకేతికతతో వివిధ సంస్థల అవసరాలకు అనుగుణంగా వాటిని సంస్థ తీర్చిదిద్దనుంది. సబ్‌స్టేషన్లు, అవసరమైన విద్యుత్ ఫీడర్లతో భవిష్యత్తు దశాబ్ద ఆవిష్కరణలకు వీలుగా దీన్ని ఏర్పాటు చేయాలనుకుంటోంది. ఆసియాలో అత్యంత శక్తిమంతమైన ఏఐ మౌలిక సదుపాయాలున్న నెట్‌వర్క్‌లలో ఒకటిగా రిలయన్స్ డేటా సెంటర్ ఉండబోతోందని అధికారులు తెలిపారు. విశాఖలో 6,000 మెగావాట్ల డేటా సెంటర్లు ఏర్పాటు చేయాలన్నదే కూటమి ప్రభుత్వ లక్ష్యం. వాటిని 2030 నాటికి అందుబాటులోకి తేవాలని ప్రభుత్వం భావిస్తోంది. ఇప్పటికే గూగుల్, రిలయన్స్, బ్రూక్‌ఫీల్డ్ కలిపి 3 వేల మెగావాట్ల డేటా సెంటర్ల ఏర్పాటుకు ముందుకు వచ్చాయి. మరో మూడు ప్రముఖ అంతర్జాతీయ సంస్థలు ప్రభుత్వంతో సంప్రదింపులు జరుపుతున్నాయి. వాటికి అవసరమైన భూములు, ఇతర సదుపాయాలపై అధికారులు కసరత్తు చేస్తున్నారు. రాబోయే మూడు నెలల్లో వాటికీ అనుమతులు ఇచ్చేందుకు అధికారులు ప్రయత్నాలు ముమ్మరం చేశారు. రిలయన్స్ పెట్టుబడి సంతోషాన్ని కలిగిస్తోంది: విశాఖలో 1,000 మెగావాట్ల హైపర్ స్కేల్ డేటా సెంటర్ ఏర్పాటుకు రిలయన్స్-డిజిటల్ కనెక్షన్ జాయింట్ వెంచర్ రూ.98 వేల కోట్ల పెట్టుబడి పెడుతుందన్న విషయాన్ని వెల్లడించడం సంతోషాన్ని కలిగిస్తోందని మంత్రి లోకేశ్ ఎక్స్‌లో పోస్ట్ చేశారు. విశాఖ భారతదేశ డేటా రాజధానిగా అవతరించబోతోందని పేర్కొన్నారు. అనంతరం జాయింట్ సీపీ తఫ్సీర్ ఇక్బాల్ మాట్లాడుతూ.. 65 లొకేషన్స్‌లో 226 క్రిటికల్ పోలింగ్ స్టేషన్లు గుర్తించినట్లు తెలిపారు. క్రిటికల్ పోలింగ్ స్టేషన్ల వద్ద పారామిలిటరీ బలగాల బందోబస్తు ఉంటుందన్నారు. అలాగే.. అన్ని పోలింగ్ స్టేషన్ల వద్ద పోలీసుల బందోబస్తు ఉంటుందని పేర్కొన్నారు. ఎన్నికల నిబంధన ఉల్లంఘన కేసులు 27 నమోదయ్యాయని చెప్పారు. ఇప్పటి వరకు రూ. 3 కోట్ల 60 లక్షల నగదు పట్టుకున్నట్లు వెల్లడించారు. 230 మంది రౌడీ షీటర్లను బైండ్ ఓవర్ చేసినట్లు సీపీ తఫ్సీర్ ఇక్బాల్ స్పష్టం చేశారు.




# క్లీన్ స్వీప్ ఓటమిపై
## రిషబ్ పంత్ క్షమాపణలు




సొంతగడ్డపై సౌతాఫ్రికాతో జరిగిన టెస్ట్ సిరీస్‌లో టీమిండియా ఘోర పరాజయంపై తాత్కాలిక సారథి, వికెట్ కీపర్-బ్యాటర్ రిషభ్ పంత్ స్పందించాడు. తాము మంచి క్రికెట్ ఆడలేదని అంగీకరిస్తూ, అభిమానుల అంచనాలను అందుకోలేకపోయి నందుకు క్షమాపణలు చెప్పాడు. కచ్చితంగా పుంజుకుని, మరింత బలంగా తిరిగివస్తామని హామీ ఇచ్చాడు.

రెండు టెస్టుల సిరీస్‌ను భారత్ 0-2 తేడాతో కోల్పోయి క్లీన్ స్వీప్ కు గురైన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో పంత్ ఇన్స్టాగ్రామ్‌లో ఒక పోస్ట్ పెట్టాడు. "గత రెండు వారాలుగా మేం సరైన ప్రదర్శన చేయలేదన్నది వాస్తవం. ఒక జట్టుగా, ఆటగాళ్లుగా మేం ఎప్పుడూ అత్యుత్తమంగా రాణించి కోట్లాది మంది భారతీయుల ముఖాల్లో చిరునవ్వులు చూడాలనుకుంటాం. ఈసారి మీ అంచనాలను అందుకోలేకపోయినందుకు మమ్మల్ని క్షమించండి. క్రీడలు ఎన్నో పాఠాలు నేర్పుతాయి. మేం కష్టపడి, లోపాలను సరిదిద్దుకుని బలంగా పుంజుకుంటాం. మీ మద్దతుకు ధన్యవాదాలు" అని పంత్ పేర్కొన్నాడు.

రెగ్యులర్ కెప్టెన్ శుభ్‌మన్ గిల్ గాయం కారణంగా గౌహతిలో జరిగిన రెండో టెస్టుకు దూరం కావడంతో, పంత్ కెప్టెన్సీ బాధ్యతలు చేపట్టాడు. అయితే ఈ మ్యాచ్‌లో భారత్ 408 పరుగుల భారీ తేడాతో ఓటమిపాలైంది. 2000 తర్వాత భారత గడ్డపై సౌతాఫ్రికాకు ఇది రెండో టెస్ట్ సిరీస్ విజయం.

పంత్ మాట్లాడుతూ, "ఈ ఫలితం తీవ్ర నిరాశపరిచింది. ప్రత్యర్థి జట్టు సిరీస్‌ను పూర్తిగా శాసించింది. ఒక జట్టుగా మేం అవకాశాలను సద్వినియోగం చేసుకోలేకపోయాం. అదే మా ఓటమికి కారణమైంది" అని ఓటమికి గల కారణాలను వివరించాడు.

# కోచ్ పదవిపై ఏ నిర్ణయమూ
## తీసుకోలేదు: బీసీసీఐ



సౌతాఫ్రికా చేతిలో టీమిండియా ఘోర పరాభవాన్ని ఎదుర్కొంది. రెండు టెస్టుల్లో ఓడి 2-0 తేడాతో వైట్ వాష్‌కు గురైంది. నిరుడు స్వదేశంలోనే న్యూజిలాండ్ చేతుల్లో కూడా క్లీన్ స్వీప్ అయింది. గంభీర్ టీమిండియాకు ప్రధాన కోచ్‌గా బాధ్యతలు చేపట్టినప్పటి నుంచి దాదాపు 16 నెలల కాలంలో భారత్ మూడు టెస్టు సిరీస్‌లు ఓడిపోయింది. ఈ నేపథ్యంలో హెడ్ కోచ్‌గా గంభీర్ ను తొలగించాలని అభిమానులు డిమాండ్ చేస్తున్నారు. ఈ నేపథ్యంలో బీసీసీఐ గంభీర్‌కు మద్దతుగా నిలబడింది. 'బీసీసీఐ తొందర పడి ఎలాంటి నిర్ణయాలు తీసుకోదు. ప్రస్తుతం టీమిండియా మార్పు దశలో ఉంది. వరల్డ్ కప్ సమీపిస్తోన్న నేపథ్యంలో కోచ్ గంభీర్ విషయంలో ఇప్పటికిప్పుడు ఏ నిర్ణయమూ తీసుకోం. అతడి కాంట్రాక్ట్ 2027 ప్రపంచ కప్ వరకు ఉంది. బీసీసీఐ.. సెలక్టర్లు, టీమ్ మేనేజ్‌మెంట్‌తో మాట్లాడి ముందుకు సాగుతుంది. కానీ కోచ్ విషయంలో సంచలన నిర్ణయాలు అంటూ ఏమీ ఉండవు' అని బీసీసీఐకి చెందిన ఓ అధికారి తెలిపారు. గువాహటి టెస్టు అనంతరం విలేకరుల సమావేశంలో గంభీర్ మాట్లాడిన విషయం తెలిసిందే. కోచ్‌గా తన భవిష్యత్తు విషయంలో విలేకరుల నుంచి ఎదురైన ప్రశ్నకు సమాధానం ఇచ్చారు. 'ఆ విషయాన్ని బీసీసీఐ నిర్ణయిస్తుంది. భారత క్రికెట్ ముఖ్యం.. కానీ నేను కాదు. ఈ విషయాన్ని నేను టీమిండియా హెడ్ కోచ్‌గా నియమితమైన తర్వాత నిర్వహించిన మొదటి ప్రెస్‌మీట్‌లోనే చెప్పాను. ఇప్పుడు కూడా అదే చెబుతున్నాను. యువ జట్టుతో ఇంగ్లండ్‌లో సాధించిన ఫలితాలను మర్చిపోయిన అభిమానులు.. న్యూజిలాండ్ చేతిలో ఓటమి గురించే మాట్లాడుతారు. నేను కోచ్‌గా ఉన్నప్పుడే టీమిండియా ఛాంపియన్స్ ట్రోఫీ, ఆసియా కప్ కూడా గెలిచింది' అని గంభీర్ అన్నాడు.




# ‘ఆంధ్ర కింగ్ తాలూకా’

## మూవీ రివ్యూ



మొదటి నుంచి కూడా రామ్ తన కథల్లో .. తన పాత్రలలో జోష్ ఉండేలా చూసుకుంటూ ఉంటాడు. ఆరంభంలో లవర్ బాయ్ పాత్రలు చేస్తూ వచ్చిన రామ్, తన కథలకు మాస్ యాక్షన్ జోడించడం మొదలుపెట్టి చాలాకాలమే అవుతోంది. ఈ సారి మాస్ లుక్ తో .. రొమాంటిక్ కామెడీ టచ్ తో ఆయన చేసిన సినిమానే ‘ఆంధ్రా కింగ్ తాలూకా’. మైత్రీ మూవీ మేకర్స్ వారి నిర్మాణంలో, దర్శకుడు మహేశ్ తెరకెక్కించిన సినిమా ఇది.

**కథ:** అది ఆంధ్రప్రదేశ్ లోని ‘గోడపల్లి లంక’ గ్రామం. ఆ గ్రామంలోనే సాగర్ (రామ్) కుటుంబం నివసిస్తూ ఉంటుంది. తండ్రి సింహాద్రి (రావు రమేశ్) .. తల్లి పుష్ప (తులసి) ఇదే అతని కుటుంబం. ఆ గ్రామస్తులు బయట ప్రపంచంలోకి రావాలంటే పడవలో గోదావరిని దాటాల్సిందే. ఆ గ్రామానికి మరో దారిలేదు .. కరెంట్ సౌకర్యం ఉండదు. అక్కడ ఎవరికీ చదువు లేదు. సింహాద్రి పట్టుదల మీద సాగర్ కి మాత్రం కాస్త చదువు వంటబడుతుంది. కాకపోతే అతనికి సినిమా పిచ్చి ఎక్కువ. స్టార్ హీరో సూర్య (ఉపేంద్ర)కి వీరాభిమాని. టౌన్లో ‘మహాలక్ష్మి’ థియేటర్ ను పురుషోత్తం (మురళీశర్మ) నడుపుతుంటాడు. అతని కూతురే మహాలక్ష్మి ( భాగ్యశ్రీ బోర్సే). ఆ థియేటర్ లోనే హీరో సూర్య సినిమాలు ఎక్కువగా ఆడుతుంటాయి. రిలీజ్ రోజున అక్కడే సాగర్ తన ఫ్రెండ్స్ తో కలిసి హడావిడి చేస్తుంటాడు. సాగర్ చదువుతున్న కాలేజ్ లోనే మహాలక్ష్మి చదువుతుంటుంది .. కాకపోతే జూనియర్. ఇద్దరి పరిచయం మాత్రం థియేటర్లోనే జరుగుతుంది. ఆ పరిచయం కాస్త ప్రేమగా మారుతుంది. హీరో సూర్య 100 వ సినిమా ఆర్థికపరమైన ఇబ్బందుల కారణంగా ఆగిపోతుంది. ఈ ప్రాజెక్టును ముందుకు తీసుకుని వెళ్లాలంటే 3 కోట్లు అవసరమవుతాయి. ఆ డబ్బును సర్దుబాటు చేయడానికి సూర్య చేసే ప్రయత్నాలు విఫలమవుతూ ఉంటాయి. ఈ నేపథ్యంలోనే, సాగర్ – మహాలక్ష్మి ప్రేమ వ్యవహారం పురుషోత్తమ్ కి తెలుస్తుంది. ఆయన సాగర్ పై మండిపడతాడు. అతణ్ణి మాత్రమే కాదు అతని ఊరును అవమానపరుస్తాడు. పురుషోత్తం కంటే పెద్ద థియేటర్ ను తన ఊర్లో కడతాననీ .. సూర్య 100వ సినిమాను తన థియేటర్ లో రిలీజ్ చేస్తాననీ.. అప్పుడే మహాలక్ష్మిని పెళ్లి చేసుకుంటానని సాగర్ ఛాలెంజ్ చేస్తాడు. అలా ఆగిపోయిన సూర్య సినిమాతో సాగర్ ఛాలెంజ్ ముడిపడిపోతుంది. తన ఛాలెంజ్ ను నెరవేర్చుకోవడం కోసం సాగర్ ఏం చేస్తాడు? ఎలాంటి పరిస్థితులను ఎదుర్కొంటాడు? ఒక అభిమానిగా .. ప్రేమికుడిగా ఏ పాత్రకు న్యాయం చేస్తాడు? అనేది మిగతా కథ.

**విశ్లేషణ:** ఇది సినిమా నేపథ్యంలో నడిచే సినిమా. అందుకు తగినట్టుగానే సినిమా షూటింగుతోనే ఫస్టు సీన్ మొదలవుతుంది. ఈ సినిమాలో హీరో .. ఒక స్టార్ హీరోకి వీరాభిమాని. ఇతగాడు ఒక థియేటర్ యజమాని కూతురి దృష్టిలో హీరో. అనుకోకుండా వీరి పెళ్లి ఆ స్టార్ హీరో సినిమాతో .. ఆ సినిమాతోనే ఓపెనింగ్ జరుపుకోనున్న థియేటర్ తో ముడిపడిపోవడం నాటకీయ పరిణామం. సూర్య 100వ సినిమా విషయంలో అతని గౌరవాన్ని కాపాడటం .. మనసుపడిన అమ్మాయికి ఇచ్చిన మాటను నిలబెట్టుకోవడం .. ఆ అమ్మాయి తండ్రికి విసిరిన ఛాలెంజ్ ను నెరవేర్చడం .. ఇక తన ఊరుకు ఒక గుర్తింపును తీసుకుని రావడం .. ఇలా చాలా బాధ్యతలను హీరో భుజాలపై పెట్టి నడిపించాడు దర్శకుడు. తన ఎనర్జీ లెవెల్స్ మరింత పెంచుకుంటూ, ఆ బరువు బాధ్యతలను మోయడానికి రామ్ తన వంతు ప్రయత్నం చేశాడనే చెప్పాలి. ఈ సినిమా మొత్తంలో కథా కథనాల సంగతి అలా ఉంచితే, హీరో తండ్రిగా రావు రమేశ్ ను .. హీరోయిన్ తండ్రిగా మురళీశర్మను ఎంచుకోవడంలో దర్శకుడు ఎక్కువ మార్కులను కొట్టేసినట్టుగా అనిపిస్తుంది. ఎందుకంటే ఈ కథ బలపడటంలో ఈ రెండు పాత్రలు ప్రధానమైనవిగా కనిపిస్తాయి. కీలకమైన స్థానాల్లో కనిపించే ఈ పాత్రలు ప్రేక్షకులను ప్రభావితం చేస్తాయి.

**పనితీరు:** ఈ సినిమా కథ .. కథనం రొటీన్ కి భిన్నంగా అయితే వెళ్లలేకపోయాయి. దర్శకుడు పాత్రలను డిజైన్ చేసిన తీరు .. వాళ్ల నుంచి అవుట్ పుట్ ను రాబట్టిన విధానం గొప్పగా అనిపిస్తుంది. కానీ లవ్ .. ఎమోషన్స్ పరంగా ఆశించిన స్థాయిలో కనెక్ట్ చేయలేకపోయారని అనిపిస్తుంది. రామ్ కాస్త ఒళ్లు చేశాడు .. అయినా ఆయన ఎనర్జీ లెవెల్స్ లో తేడా రాలేదు. అయితే ఈ పాత్రలో తన హెయిర్ స్టైల్ పై కాస్త దృష్టి పెట్టవలసింది. ఇక భాగ్యశ్రీ గ్లామర్ పరంగా ప్రధానమైన ఆకర్షణగా నిలిచిందనే చెప్పాలి. ఆ సినిమాలోను చూపులతో ఆమె చేసిన విన్యాసాలు కుర్రాళ్ల మనసులు చిక్కుబడిపోతాయి.

ఈ సినిమా కథకు రామాయణాన్ని అన్వయిస్తూ మాట్లాడే సీన్ లో రావు రమేశ్, కూతురు ప్రేమ పట్ల ఆవేశాన్ని వ్యక్తం చేసే పాత్రలో మురళీశర్మ నటన గొప్పగా అనిపిస్తుంది. సిద్ధార్థ – జార్జ్ విలియమ్స్ కెమెరా పనితనం బాగుంది. సన్నివేశాలను తెరపై అందంగా ఆవిష్కరించిన తీరు మెప్పిస్తుంది. వివేక్ – మెర్విన్ బాణీలు ఫరవాలేదు. బ్యాక్ గ్రౌండ్ స్కోర్ మాత్రం అక్కడక్కడా కాస్త సన్నివేశాలను దాటి వెళ్లింది. శ్రీకర్ ప్రసాద్ ఎడిటింగ్ బాగుంది. ‘నువ్వెవరో తెలుసుకోవడానికి వచ్చి, నేనేమిటో తెలుసుకున్నాను’ .. ‘నాకు పేరు పెట్టావు .. ఆ పేరును నిలబెట్టావు’ వంటి డైలాగ్స్ కనెక్ట్ అవుతాయి.

**ముగింపు:** తేలికగా చెప్పవలసిన కొన్ని సన్నివేశాలు బలంగా చెప్పడానికి ట్రై చేయడం, బలమైన కొన్ని సన్నివేశాలను తేలికగా తేల్చి పారేయడం ఒక లోపంగా మనకి కనిపిస్తుంది.

రామ్ ఫ్యాన్స్ కి ఈ సినిమా నచ్చే అవకాశాలు ఉన్నాయి.

## మెగాస్టార్ చిరంజీవిపై గతంలో వ్యాఖ్యలు...

# స్పందించిన కీర్తి సురేశ్



ప్రముఖ నటి కీర్తి సురేష్, మెగాస్టార్ చిరంజీవి, దళపతి విజయ్ డ్యాన్స్‌పై గతంలో తాను చేసిన వ్యాఖ్యలకు సంబంధించి తలెత్తిన వివాదంపై స్పష్టతనిచ్చారు. ఆమె నటించిన ‘రివాల్వర్ రీటా’ సినిమా ప్రమోష న్‌లో భాగంగా హైదరాబాద్‌లో జరిగిన విలేకరుల సమావేశంలో ఆమె ఈ విషయంపై మాట్లాడారు. ఈ చిత్రం ఈ నెల 28న థియేటర్లలో విడుదల కానుంది.

ఈ కార్యక్రమంలో ఒక విలేఖరి, “గతంలో మీరు చిరం జీవి కంటే విజయ్ బాగా డ్యాన్స్ చేస్తారని అన్నారు. ఆ వ్యాఖ్యలు అప్పట్లో చర్చనీయాంశమయ్యాయి. అలా ఎందుకు అనాల్సి వచ్చింది?” అని ప్రశ్నించారు. దీనికి కీర్తి సురేష్ బదులిస్తూ, తన మాటలు ఎవరినైనా బాధపెట్టి ఉంటే క్షమించాలని కోరారు.

“నేను దళపతి విజయ్ సర్‌కు వీరాభిమానిని. ఈ విషయం చిరంజీవికి కూడా తెలుసు. గతంలో సినిమా సెట్స్‌లో మేమిద్దరం దీనిపై సరదాగా మాట్లాడుకున్నాం. ఆయన చాలా స్పోర్టివ్‌గా తీసుకున్నారు. నాకు చిరంజీవి గారిపై ఎంతో గౌరవం ఉంది. నాకు ఏది అనిపిస్తే అది చెప్పాను. కొన్ని సార్లు మనసులో ఉన్నది చెప్ప లేనప్పుడు చాలా బాధగా ఉం టుంది,” అని కీర్తి వివరించారు.

ప్రస్తుతం లేడీ ఓరియెంటెడ్ చిత్రాలపై దృష్టి పెట్టిన కీర్తి సురేష్, ‘రివాల్వర్ రీటా’తో మరోసారి ప్రేక్షకులను అలరించేందుకు సిద్ధమయ్యారు. కొన్ని వాయిదాల తర్వాత ఈ సినిమా ఎట్టకేలకు ప్రేక్షకుల ముందుకు రాబోతోంది.






Edited, Printed, Published & Owned by **LEKKALA SREENU** and Published from D.NO: 4-14/5-201, Revenue Ward NO. 57, Aganampudi, Near Toll Gate, Duvvada, Talarivanipalem,VISAKHAPATNAM, AP-530049 and Printed at **Guddapuvalasa Ramani**, D.No. 18-135/1/1, Opp. Apollo Hospital, Pedagadhili, VISAKHAPATNAM, A.P.-530040. E-mail: Pathakamnews.ap@gmail.com, **Mobile No: 7097975757, Reg No. APTEL/25/A2082**